అచల గురుమాతాజీ సమేత అచల గురూజీ
వారి అఖండ పరిపూర్ణ ఆశీస్సులతో



అచలగురు మాతాజీ శీలం సూర్యకాంతమాంబ సమేత
అచలగురూజీ వెంకటదాసార్యులు

సత్య దీపిక ఉదయం

తెలుగు దినపత్రిక

ప్రచురణ : అమలాపురం | సంపుటి : 01 | సంచిక : 120 | బుధవారం 04-11-2026 | ఎడిటర్: ఎస్.ఎస్ రావు | పేజీలు : 04 | వెల : 3-00

SDU NEWS
SATHYA DEEPIKA UDAYAM
PLEASE SUBSCRIBE | SHARE | LIKE

రౌడీయిజం, గూండాయిజంతో భయభ్రాంతులకు గురిచేశారు



2లో

- నగరి, పుత్తూరు మున్సిపాలిటీల్లో వైసీపీకి ఏడు, నాలుగు వార్డులు
- విజయం సాధించిన అభ్యర్థులకు మాజీ మంత్రి రోజా అభినందనలు
- నామినేషన్ల సమయంలో వైసీపీ అభ్యర్థులకు అడ్డంకులు సృష్టించారు
- రౌడీయిజం, గూండాయిజంతో భయపెట్టారని ఆరోపణ
- మూడు పార్టీలు కలిసి వైసీపీపై పోటీ చేశాయని వ్యాఖ్య
- పోలీసులను, అధికారులను అడ్డుపెట్టుకుని కూటమి విజయం
- రెడ్‌బుక్ రాజ్యాంగంతో రాష్ట్రంలో పాలన సాగుతోంది
- ఇబ్బందులు ఎదురైనా చెక్కుచెదరని వైసీపీ ఓటు బ్యాంకు

29 రెళపె దకిణ మధ్య రైల్వే నియంత్రణ

- ఒంగోలుకు దక్షిణంగా తీరం దాటిన మురసు తుఫాన్
- తీర ప్రాంతాల్లో బలమైన ఈదురుగాలులు.. భారీ వర్షాలు
- విజయవాడ--ఒంగోలు--గూడూరు మార్గంలో రైళ్ల నిలిపివేత
- కరవది రైల్వే స్టేషన్ వద్ద తీవ్ర వేగంతో గాలులు
- 19 అప్, 10 డౌన్ రైళ్లపై నియంత్రణ
- కొన్ని రైళ్లు రద్దు.. మరికొన్ని దారి మళ్లింపు
- మరికొన్ని రైళ్ల రీషెడ్యూల్



2లో

తుఫాన్ల సహాయక చర్యల్లో టీమ్ స్పిరిట్‌తో పనిచేశాం



- దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను 4--5 రోజుల్లోనే గాడిన పెట్టాం
- తుఫాన్లు...కరవుపై ఒకేసారి కేంద్ర బృందాలు ఏపీలో పర్యటిస్తున్నాయి
- ప్రకృతి విపత్తులను తట్టుకునేలా శాశ్వత పరిష్కారాలపై అధ్యయనం
- తుఫాన్లలో ప్రజల ప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా పనిచేశాం
- అర్నబ్, మురసు తుఫాన్ల సహాయక చర్యలపై ఆర్టీజీఎస్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి, **సత్యదీపిక ఉదయం**

వరుసగా విరుచుకుపడిన అర్నబ్, మురసు తుఫాన్లలో ప్రాణనష్టాన్ని నివారిస్తూ, ఆస్తినష్టాన్ని సాధ్యమైనంతగా తగ్గించేందుకు ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో పనిచేసిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. మంగళవారం సీఎం చంద్రబాబు సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంలో మీడియా సమావేశం నిర్వహించారు. వరుస తుఫాన్లపై ప్రభుత్వ యంత్రాంగం చేపట్టిన చర్యలను మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ తుఫాన్ల సమయంలో ప్రభుత్వంలోని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది రాత్రిపగలు అలుపు లేకుండా పనిచేశారని ప్రశంసించారు. ముఖ్యంగా ప్రభావిత జిల్లాల కలెక్టర్లు టీమ్ లీడర్లుగా వ్యవహరించి సహాయక చర్యలను సమర్థంగా సమన్వయం చేశారని కొనియాడారు. ముఖ్యమంత్రి మొదలుకుని స్వర్ణ

మిగతా 2లో

కంగ్రాట్స్ చంద్రబాబు టీమ్!

- దేశంలో ఎన్నికల సంస్కరణలు అత్యవసరమని వ్యాఖ్య
- సోషల్ మీడియా వేదికగా మాజీ సీఎం ఘాటు స్పందన

- ఇవి ఎన్నికలు కాదు, ఏకపక్షంగా జరిగిన సెలక్షన్లు
- నామినేషన్ల నుంచి కౌంటింగ్ వరకు ప్రక్రియ హైజాక్
- మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి
- చంద్రబాబు, పోలీస్ వ్యవస్థ, ఎస్ఈసీపై తీవ్ర విమర్శలు
- ప్రతిపక్షానికి పోటీ చేసే అవకాశమే ఇవ్వలేదని ఆరోపణ
- అధికార పార్టీ అభ్యర్థులను ప్రజలు ఎన్నుకోలేదు.. ఎ
- ఆ పార్టీనే సెలెక్ట్ చేసిందని ఎద్దేవా



అమరావతి, **సత్యదీపిక ఉదయం**

ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో అధికార కూటమి ప్రభంజనం సృష్టిస్తున్న వేళ, వైసీపీ అధినేత జగన్ సోషల్ మీడియా వేదికగా ఘాటు గా స్పందించారు. ఎన్నికల ప్రక్రియ ఏకపక్షంగా జరిగిందని ఆరోపిస్తూ, ఇవి ఎలక్షన్లు కావని, సెలెక్షన్లు అని ఆయన వ్యంగ్యం ప్రదర్శించారు.చంద్రబాబు, పోలీసులు, రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఉద్దేశించి జగన్ వ్యంగ్యంగా అభినం దనలు తెలిపారు. ప్రతిపక్షానికి పోటీ చేసే అవకాశమే ఇవ్వ కుండా ఎన్నికల్లో అద్భుతంగా ఎలా గెలవచ్చో నిరూ పించినందుకు చంద్రబాబు టీమ్, పోలీసులు, ఎస్ఈసీకి కంగ్రాట్స్!" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. నామినేషన్ల దగ్గరి నుంచి మొదలుకొని స్ట్రూటినీ, నామినేషన్ల ఉపసంహరణ,

- మిగతా 2లో పేజీలో

మరింత సేవ చేసేందుకు లభించిన అవకాశం

మున్సిపల్ ఎన్నికల విజయంపై మంత్రి నారా లోకేశ్ స్పందన

- ప్రజా తీర్పును వినయంతో స్వీకరిస్తున్నాం
- గత రెండున్నరేళ్ల సుపరిపాలనకు ప్రజల ఆశీర్వాదమే ఈ విజయం
- గెలుపొందిన టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థులకు అభినందనలు
- కూటమి విజయం కోసం కృషి చేసిన నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు
- ఎన్నికలు ముగిశాయి.. ఇక మా ఏకైక లక్ష్యం ప్రజాసేవే
- ప్రజల ఆకాంక్షల సాధనకు మరింత కష్టపడి పనిచేస్తాం
- మంత్రి, టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్



సత్యదీపిక ఉదయం పురపాలిక ఎన్నికల ఫలితాలు సంబరాలు చేసుకోవడానికి కాదని, ప్రజలకు మరింత సేవ చేసేందుకు లభించిన అవకాశమని రాష్ట్ర మంత్రి, టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ లో కూటమి ప్రభంజనం సృష్టిస్తున్న నేపథ్యంలో,

కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజలు విశ్వాసం చూపారు

- ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లోనూ ఇదే విజయం పునరావృతం చేస్తాం
- మున్సిపల్ ఎన్నికల విజయాలు ప్రభుత్వ పాలనకు ప్రజామోదం
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం

- ఈవీఎం అయినా... బ్యాలెట్ అయినా విజయం కూటమిదే
- ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం
- కూటమి అభ్యర్థుల విజయంపై పవన్ కళ్యాణ్ హర్షం
- జనసేన, టీడీపీ, బీజేపీ నేతలు, కార్యకర్తలకు అభినందనలు
- ప్రధాని మోదీ సహకారంతో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేస్తాం



పూర్తి 2లో

అమరావతి, **సత్యదీపిక ఉదయం**

నగర పాలక, పుర పాలక, నగర పంచాయతీ ఎన్నికల్లో కూటమి పక్షాలకు దక్కుతున్న అఖండ విజయాలు– మా ప్రభుత్వ పాలనకి దక్కిన మద్దతుగా భావిస్తున్నాము. ఇది ఎంతో అమూల్యమైన తీర్పు. మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు విషయంలో కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల పట్ల పట్టణ

దేశీయ మార్కెట్లలో మళ్లీ బుల్ జోరు..



2లో

7ల. హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లకు భారీ డిమాండ్
8ల. సెన్సెక్స్ 76,917 పాయింట్ల వద్ద ముగింపు.. నిఫ్టీ 23,810కు చేరిక
9ల. మార్కెట్ ర్యాలీలో మెరిసిన బ్యాంకింగ్, ఆటో,
10ల. ఎల్‌టీసీజీ పన్నుపై కేంద్రం సానుకూల

రూ.5 కోట్లు ఇవ్వకుంటే లేపేస్తాం..



2లో

తుఫాన్ల సహాయక చర్యల్లో టీమ్ స్పిరిట్‌తో పనిచేశాం

వార్డు, స్వర్ణ గ్రామ సిబ్బంది వరకు ప్రతి ఒక్కరూ టీమ్ స్పిరిట్‌తో పనిచేశారని పేర్కొన్నారు.

అధికార యంత్రాంగం, ప్రజల సహకారంతోనే సహాయక చర్యలను సమర్థంగా నిర్వహించగలిగామని సీఎం చెప్పారు. ప్రజల ప్రాణాలను కాపాడటం, ప్రభావిత ప్రాంతాల్లో సాధారణ పరిస్థితులను త్వరగా పునరుద్ధరించడమే లక్ష్యంగా అందరం సమష్టిగా కృషి చేశామని తెలిపారు. విపత్తు సమయంలో ప్రజల కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలియజేశారు. విపత్తు నిర్వహణలో రక్షణ, సహాయక చర్యలు, పునరావాసం అనే మూడు అంశాలకు అత్యంత ప్రాధాన్యమిచ్చామని చెప్పారు. తుఫాన్ల గమనాన్ని, గాలుల వేగాన్ని, వర్షపాత అంచనాలను నిరంతరం విశ్లేషిస్తూ ముందస్తు ప్రణాళికతో వ్యవహరించామని వెల్లడించారు. ఆర్టీజీఎస్ ద్వారా క్షేత్రస్థాయి యంత్రాంగానికి ఎప్పటికప్పుడు కచ్చితమైన సమాచారాన్ని చేరవేశామని, అవేర్ వ్యవస్థ ద్వారా అందిన డేటాను విశ్లేషించి నిర్ణయాలు తీసుకున్నామని ముఖ్యమంత్రి వివరించారు. గాలుల వేగం, వర్షపాతం, వరద నిర్వహణ, నీటి మళ్లింపు తదితర అంశాలపై చేసిన అంచనాలు క్షేత్రస్థాయి వాస్తవాలతో పోల్చినప్పుడు 90 శాతం వరకు సరైనవిగా తేలాయని పేర్కొన్నారు. ముంపు గ్రామాలు, తుఫాను ప్రభావిత ప్రాంతాలను ముందుగానే గుర్తించి, అవసరమైన సహాయక సిబ్బంది, పరికరాలను అక్కడ మోహరించడంతో సహాయక చర్యలను వేగంగా చేపట్టగలిగామని సీఎం చంద్రబాబు తెలిపారు.

4--5 రోజుల్లోనే పూర్తి చేశాం:

తుఫాన్ల కారణంగా వివిధ జిల్లాల్లో విద్యుత్ వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిన్నప్పటికీ, యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ పనులు చేపట్టి కేవలం 4--5 రోజుల్లోనే సరఫరాను చాలావరకు పునరుద్ధరించామని ముఖ్యమంత్రి వెల్లడించారు. సుమారు 31 వేల విద్యుత్ స్తంభాలు కూలిపోగా, 4,095 గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందని, 548 సబ్‌స్టేషన్ల పరిధిలో సరఫరా నిలిచిపోయిందని తెలిపారు. ఇంత భారీగా దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను పూర్తిస్థాయిలో గాడిలో పెట్టేందుకు సాధారణంగా కనీసం 20 రోజుల సమయం పట్టేదని, అయితే పక్కా ప్రణాళిక, సమన్వయం, సిబ్బంది అంకితభావంతో నాలుగైదు రోజుల్లోనే పునరుద్ధరణ సాధ్యమైందని సీఎం చంద్రబాబు వివరించారు. విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల నుంచి క్షేత్రస్థాయి సిబ్బంది వరకు అందరూ నిరంతరం పనిచేశారని చెప్పారు. భారీ వర్షం కురుస్తున్నా లెక్కచేయకుండా చెట్లను తొలగిస్తూ, కూలిన స్తంభాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేశారని, స్తంభాలు పాతేందుకు పెద్ద సంఖ్యలో డ్రిల్లింగ్ యంత్రాలను వినియోగించామని తెలిపారు. ఆక్వా చెరువుల్లోనూ విద్యుత్ స్తంభాలు కూలిపోయాయని, వేలాది చెట్లు నేలకొరిగినా సిబ్బంది వర్షంలోనే వాటిని తొలగించి పునరుద్ధరణ పనులు కొనసాగించారని పేర్కొన్నారు. విద్యుత్ సిబ్బంది ప్రాణాలకు తెగించి పనిచేసి సరఫరాను త్వరగా పునరుద్ధరించారని ముఖ్యమంత్రి అభినం దించారు.5 వేల మంది గర్భిణుల తరలింపు..

. 1029 కాన్పులు:తుఫాన్ల సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడటంతో పాటు, వారికి అవసరమైన నిత్యావసర వస్తువులు, వైద్య సేవలు అందించడంపై ప్రత్యేక దృష్టి పెట్టామని సీఎం చంద్రబాబు తెలిపారు. తుఫాను ప్రభావిత ప్రాంతాలకు చెందిన సుమారు 5 వేల మంది గర్భిణులను ముందుగానే గుర్తించి ఆస్పత్రులకు తరలించామని వెల్లడించారు. ఈ వారం రోజుల్లోనే 1,029 మంది గర్భిణులకు ప్రసవాలు జరిగాయని వివరించారు. గర్భిణులు, నవజాత శిశువుల ఆరోగ్య భద్రతకు అవసరమైన వైద్య సదుపాయాలు కల్పించామని చెప్పారు.

29 రైళ్లపై దక్షిణ మధ్య రైల్వే నియంత్రణ

విజయవాడ, ఒంగోలు, గూడూరు రైల్వే మార్గంలో రైళ్ల రాకపోకలను అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు. కరవది రైల్వే స్టేషన్ వద్ద తీవ్ర వేగంతో గాలులు వీస్తున్న పరిస్థితి. తుఫాన్ పరిస్థితుల నేపథ్యంలో రైళ్ల రాకపోకలపై దక్షిణ మధ్య రైల్వే నియంత్రణ విధించింది. మొత్తం 29 రైళ్లపై తుఫాన్ ప్రభావం ఉండటంతో 19 అప్, 10 డౌన్ రైళ్లపై అధికారులు నియంత్రణ విధించారు. కొన్ని రైళ్లను రద్దు చేయగా.. మరికొన్ని దారి మళ్లించడంతో పాటు రీషెడ్యూల్ చేశారు. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు రైళ్ల నియంత్రణ కొనసాగుతుందని రైల్వే అధికారులు స్పష్టం చేశారు. ప్రయాణానికి ముందు రైళ్ల ప్రస్తుత పరిస్థితిని తెలుసుకోవాలని ప్రయాణికులకు సూచించారు. రైళ్ల సమాచారం కోసం ఎన్టీఈఎస్ యాప్‌ను పరిశీలించాలని తెలిపారు. ప్రయాణికులు అధికారిక రైల్వే ప్రకటనలను మాత్రమే అనుసరించాలని రైల్వే అధికారులు విజ్ఞప్తి చేశారు.

అభివృద్ధికి పట్టం

పెనుకొండ, పెనుకొండ మున్సిపాల్టీ సహా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు అభివృద్ధికి పట్టం కడుతూ, కూటమి అభ్యర్థులకు ఓట్లేశారని, చొక్కా మడతపెడతానని బెదిరించిన జగన్ ను మడత పెట్టి పక్కన పడేశారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. రాబోయే పరిషత్ ఎన్నికల్లోనూ క్లీన్ స్వీప్ చేయబోతున్నామని, కూటమి ప్రభుత్వానికి అండగా నిలిచిన ప్రజలకు ధన్యవాదాలని తెలిపారు. మంగళవారం మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో పెనుకొండ మున్సిపాల్టీలో కూటమి అభ్యర్థులు అఖండ విజయం సాధించిన అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో మంత్రి సవిత మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మున్సిపాల్టీల్లోనూ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు జై కొట్టారన్నారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్ సిలెండర్లు, ఉచిత బస్సు ప్రయాణం వంటి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలను ఆకట్టుకున్నాయన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు అఖండ మెజార్టీతో గెలిపించారని మంత్రి సవిత తెలిపారు.

పరిషత్ ఎన్నికల్లోనూ స్వీప్ చేస్తాం...

పెనుకొండ మున్సిపాల్టీలో 23 వార్డులతో పాటు చైర్మన్ అభ్యర్థిని ప్రజల సహకారంతో కూటమి ప్రభుత్వం గెలుచుకుందని మంత్రి సవిత తెలిపారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారన్నారు. పెనుకొండ ప్రజల ఆదరాభిమానాలతో క్లీన్ స్వీప్ చేశామన్నారు. రాబోయే జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లోనూ మున్సిపల్ ఎన్నికల మాదిరిగా క్లీన్ స్వీప్ చేయబోతున్నట్లు మంత్రి ధీమా వ్యక్తంచేశారు. పెనుకొండ నియోజక వర్గ చరిత్రలోనే గతంలో ఎన్నడూ లేనంత అభివృద్ధి చేపట్టామన్ని, ప్రజలు అభివృద్ధికి వెన్నుదన్నుగా నిలుస్తూ... పరిషత్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ఓటేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

రౌడీయిజం, గూండాయిజంతో భయభ్రాంతులకు గురిచేశారు - మాజీ మంత్రి రోజా



నగరి, నగరి, పుత్తూరు మున్సిపాలిటీల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు విజయం సాధించారు. నగరి మున్సిపాలిటీలో వైఎస్సార్‌సీపీ ఏడు వార్డులను కైవసం చేసుకోగా, పుత్తూరు మున్సిపాలిటీలో నాలుగు వార్డుల్లో పార్టీ అభ్యర్థులు గెలుపొందారు. నగరిలో 3, 15, 18, 23, 26, 28, 38 వార్డుల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు విజయం సాధించగా పుత్తూరులో 4, 27, 29, 36 వార్డుల్లో పార్టీ అభ్యర్థులు గెలుపొందారు.

ఈ సందర్భంగా విజయం సాధించిన వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు మాజీ మంత్రి ఆర్కే రోజాను కలిశారు. వారిని రోజా అభినందించారు. అనంతరం ఆమె కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికల నామినేషన్ల సమయంలో తమ పార్టీ అభ్యర్థులను అడ్డుకున్నారని ఆరోపించారు. రౌడీయిజం, గూండాయిజంతో అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేశారని మండిపడ్డారు. మూడు పార్టీలు కలిసి వైఎస్సార్‌సీపీపై పోటీ చేశాయని వ్యాఖ్యానించారు.అయినప్పటికీ తమ పార్టీ అభ్యర్థులు విజయం సాధించిన వార్డుల్లో భారీ మెజార్టీలు సాధించారని రోజా తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందని, నారా లోకేష్ తీరుపై విమర్శలు గుప్పించారు. పోలీసులను, అధికారులను అడ్డుపెట్టుకుని కూటమి ప్రభుత్వం ఈ విజయాలు సాధించిందని రోజా ఆరోపించారు. ఇన్ని ఇబ్బందులు ఎదురైనా వైఎస్సార్‌సీపీ ఓటు బ్యాంకు చెక్కుచెదరలేదని ఆమె స్పష్టం చేశారు. 2029 ఎన్నికల్లో ప్రజలు కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని ధీమా వ్యక్తం చేశారు. రౌడీ రాజకీయాలకు ప్రజలు తమ ఓటుతో సమాధానం చెప్పాలని రోజా పిలుపునిచ్చారు.

దేశీయ మార్కెట్లలో మళ్లీ బుల్ జోరు..

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం కూడా భారీ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గుముఖం పట్టడం, ఎల్‌టీసీజీ ట్యాక్స్ మినహాయింపు ఉంటుందన్న అంచనాలతో మార్కెట్ సెంటిమెంట్ బలపడింది. దీనికితోడు మన ఈక్విటీల్లోకి విదేశీ నిధుల ప్రవాహం కొనసాగడమూ కలిసొచ్చింది. దాంతో సూచీలు 1 శాతానికి పైగా లాభపడ్డాయి. వరుసగా నాలుగో సెషన్‌లోనూ సూచీలు రాణించాయి. సెన్సెక్స్ 1200 పాయింట్లపైకి ఎగబాకింది. నిఫ్టీ (చీఱట్ఎ) సైతం 23,800 మార్కును దాటింది.సెన్సెక్స్ ఉదయం 76,288.65 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమై రోజంతా లాభాల్లోనే కొనసాగింది. చివరికి ఇంట్రాడే గరిష్ఠాల వద్ద 1225.07 పాయింట్లు ఎగబాకి 76,917.85 వద్ద ముగిసింది. నిఫ్టీ 370.05 పాయింట్లు పెరిగి 23,810.85 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ 30లో పవర్‌గ్రిడ్, ఎన్‌బీఐ, ఎన్‌టీపీసీ, టాటాస్టీల్, ట్రెంట్ కంపెనీల షేర్లు తప్ప మిగతా కంపెనీల షేర్లన్నీ లాభపడ్డాయి. ముఖ్యంగా హిందుస్థాన్ యునిలీవర్, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఏషియన్ పెయింట్స్, అల్ట్రాటెక్ సిమెంట్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ ధర 105.56 డాలర్ల వద్ద కొనసాగుతున్నది. బంగారం ఔన్స్ ధర 3,906.19 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. దేశీయ మార్కెట్‌లోకి విదేశీ పెట్టుబడిదారులను ఆకర్షించడానికి, భారత మ్యూచువల్ ఫండ్‌లకు ఊరట కల్పించేందుకు ఈక్విటీ ప్రతిఫలాలపై దీర్ఘకాలిక మూలధన లాభాల పన్ను రద్దు చేయాలని మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ.. ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. వీటిని పరిగణనలోకి తీసుకుంటామని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ చెప్పడం విదేశీ మదుపర్లలో ఉత్సాహాన్ని నింపింది. దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం కూడా భారీ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గుముఖం పట్టడం, ఎల్‌టీసీజీ ట్యాక్స్ (గాజ+ఖఇ) మినహాయింపు ఉంటుందన్న అంచనాలతో మార్కెట్ సెంటిమెంట్ బలపడింది. దీనికితోడు మన ఈక్విటీల్లోకి విదేశీ నిధుల ప్రవాహం కొనసాగడమూ కలిసొచ్చింది. దాంతో సూచీలు 1 శాతానికి పైగా లాభపడ్డాయి. వరుసగా నాలుగో సెషన్‌లోనూ సూచీలు రాణించాయి. సెన్సెక్స్ (గావఅంవఱ) 1200 పాయింట్లపైకి ఎగబాకింది. నిఫ్టీ (చీఱట్ఎ) సైతం 23,800 మార్కును దాటింది.సెన్సెక్స్ ఉదయం 76,288.65 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమై రోజంతా లాభాల్లోనే కొనసాగింది. చివరికి ఇంట్రాడే గరిష్ఠాల వద్ద 1225.07 పాయింట్లు ఎగబాకి 76,917.85 వద్ద ముగిసింది. నిఫ్టీ 370.05 పాయింట్లు పెరిగి 23,810.85 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ 30లో పవర్‌గ్రిడ్, ఎన్‌బీఐ, ఎన్‌టీపీసీ, టాటాస్టీల్, ట్రెంట్ కంపెనీల షేర్లు తప్ప మిగతా కంపెనీల షేర్లన్నీ లాభపడ్డాయి. ముఖ్యంగా హిందుస్థాన్ యునిలీవర్, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఏషియన్ పెయింట్స్, అల్ట్రాటెక్ సిమెంట్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు లాభపడ్డాయి.

కంగ్రాట్స్ చంద్రబాబు టీమ్!

పోలింగ్ ఏజెంట్ల నియామకం, పోలింగ్ సరళి, పోలింగ్ శాతం, చివరకు కౌంటింగ్ వరకు ప్రతీ దశను అధికార పక్షం హైజాక్ చేసిందని జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. అభ్యర్థులను ప్రజలు ఎన్నుకోలేదని, అధికార పార్టీయే వారిని సెలెక్ట్ చేసిందని ఎద్దేవా చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో దేశంలో ఎన్నికల సంస్కరణలు ఎంత అవసరమో స్పష్టమవుతోందని జగన్ అభిప్రాయపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా వెలువడుతున్న మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి
భారీ విజయం దిశగా దూసుకెళుతుండగా, వైసీపీ అనేకచోట్ల పరాజయం పాలవుతున్న నేపథ్యంలో జగన్ చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

కూటమి ప్రభుత్వ పాలనపై పట్టణ నగర ప్రజలు విశ్వాసం చూపారు

ప్రజలు విశ్వాసం కనబరుస్తున్నారు అనడానికి ఈ ఫలితాలే నిదర్శనం. సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి పాలైన పార్టీ ఈవీఎంలను నిందించింది. ఇప్పుడు బ్యాలెట్ ద్వారా చేపట్టిన స్థానిక ఎన్నికలలోనూ ప్రజలు అదే స్థాయి విజయం కూటమికి ఇచ్చారు. ఈవీఎం అయినా, బ్యాలెట్ అయినా ప్రజలు కూటమి పక్షాన ఉన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీకి దక్కిన బలమైన మద్దతు ఎంతో విలువైనది. చైర్మన్, మేయర్ అభ్యర్థులకి దక్కిన విజయాలు, ఆధిక్యతలు పరిశీలిస్తుంటే– పట్టణ, నగర ప్రజలు జనసేనకి ఇస్తున్న ఆదరణ ఎంతో విలువైనది. వారు పార్టీ పట్ల కనబరిచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాము. జనసేన, టీడీపీ, బీజేపీలకి అండగా నిలిచిన ఓటర్లకు ధన్యవాదాలు. విజేతలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ గెలుపు కోసం కృషి చేసిన జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులకి, కార్యకర్తలకు అభినందనలు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంపూర్ణ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన అనుభవంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్తాము. మునిసిపాలిటీ ఎన్నికల్లో వచ్చిన ఘన విజయాన్ని ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లోనూ సాధిస్తామనే విశ్వాసం ఉందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

మరింత సేవ చేసేందుకు లభించిన అవకాశం

ప్రజా తీర్పును తమ ప్రభుత్వం ఎంతో వినయంతో స్వీకరిస్తోందని, ఈ గెలుపు పట్ల తాము పొంగిపోవడంలేదని ఆయన పేర్కొన్నారు. పురపాలిక ఎన్నికల ఫలితాల ట్రెండ్ పై ఆయన సోషల్ మీడియా వేదికగా స్పందించారు.గత రెండున్నరేళ్లుగా రాష్ట్రంలో కొనసాగుతున్న సుపరిపాలనకు ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదమే ఈ విజయమని లోకేశ్ అభివర్ణించారు. ఈ విజయం కోసం సమష్టిగా కృషి చేసిన టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. కూటమి తరఫున గెలుపొందిన అభ్యర్థులందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.ఎన్నికలు ముగిశాయి. ఇక మా ఏకైక లక్ష్యం సేవ మాత్రమే. పార్టీలకు అతీతంగా ప్రతి పౌరుడికి సేవ చేస్తాం. ఇక్కడ అహంకారానికి ఎలాంటి తావులేదు అని లోకేశ్ స్పష్టం చేశారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే తమ అసలైన బాధ్యత అని ఆయన ఉద్ఘాటించారు.

వారి ఆకాంక్షలను నెరవేర్చేందుకు గతంలో కంటే మరింత కష్టపడి పనిచేస్తామని హామీ ఇచ్చారు. ప్రజా తీర్పు తమపై మరింత బాధ్యతను పెంచిందని, దానిని నిబద్ధతతో నెరవేరుస్తామని లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు.

కార్యకర్తల కష్టానికి, ప్రజల నమ్మకానికి దక్కిన గుర్తింపు

అమరావతి, రాష్ట్రంలోని 92 పురపాలక సంస్థల్లో ఎన్డీయే కూటమికి 93 నుంచి 95 శాతం స్థానాల్లో చారిత్రాత్మక విజయాన్ని కట్టబెట్టి, కూటమి ప్రభుత్వంపై తమ అచంచలమైన విశ్వాసాన్ని చాటుకున్న ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల నమ్మకం, కూటమి కార్యకర్తల అహర్నిశల శ్రమ వెరసి ఈ అపూర్వ విజయాన్ని సాధించాయని ఆయన పేర్కొన్నారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అమలు చేస్తున్న సంక్షేమం, వేగవంతంగా సాగుతున్న అభివృద్ధి, అందిస్తున్న పారదర్శక సుపరిపాలన,
కాపాడుతున్న సామాజిక న్యాయానికి ప్రజలు తమ ఓటు ద్వారా సంపూర్ణ ఆమోదముద్ర వేశారు. పరిపాలనా దక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి సమర్థ నాయకత్వంపై, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిబద్ధతపై, యువ నేత నారా లోకేష్ దార్శనికతపై, అలాగే రాష్ట్ర బీజేపీ నాయకత్వంపై ప్రజలకున్న తిరుగులేని విశ్వాసానికి ఈ ఫలితాలే ప్రత్యక్ష తార్కాణం. తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల మధ్య ఉన్న పటిష్టమైన ఐక్యతకు, రాష్ట్ర ప్రగతికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంపూర్ణ సహకారానికి ప్రజలు ముక్తకంఠంతో జై కొట్టారు. కూటమి ప్రభుత్వ విధానాలకు బ్రహ్మరథం పట్టారు. పార్టీల జెండాలను భుజాన మోసి, గెలుపు కోసం అలుపెరగక పనిచేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. అలాగే ప్రజల ఆశీస్సులతో ఘన విజయం సాధించిన అభ్యర్థులందరికీ నా ప్రత్యేక శుభాకాంక్షలు.

చిన్న వయసులోనే ప్రతిభ చాటుతున్న చిన్నారి



తిరుపతి, నవంబర్ 3, (సత్యదీపిక ఉదయం ప్రతినిధి) తాటితోపు, ఐ.ఐ.టి ఓలింపియాడ్ స్కూల్ లో మొదటితరగతి చదువుతున్న చిన్నారి ఎం. చైత్ర లాస్య ఇటీవల జరిగిన పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచి ప్రథమస్థానంలో నిలిచి ంది. మరియు కాలిగ్రఫీలోనూ రెండవ స్థానం సంపాదించుకుంది. ఇలా వివిధ రంగాలలో చదువు లోనూ ఆసక్తి చక్కని ప్రతిభ చూపిస్తున్న చిన్నారి విజయాలకు అధ్యాపకుల సహకారం కూడా చాలా వుంది అని భవిష్యత్తులో మరిన్ని విజయాలు సొంతం చేసుకునేలా పాపను ప్రోత్సహిస్తామని తల్లిదండ్రులు మహేశ్వరి చంద్రశేఖర్ సంతోషంతో తెలియజేసారు.

తాళ్లపూడిలో బ్యాలెట్ల ప్రక్రియ ఆలస్యంగా ప్రారంభం.సమాచారం లేదని నాయకులు ఆరోపణ

తాళ్లపూడి 2 నవంబర్ సత్యదీపిక ఉదయం:-
తాళ్లపూడి మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో సోమవారం పోస్టల్ బ్యాలెట్ల వోటింగ్ ను ఆర్. వో జయ వర లక్ష్మి ఆధ్వర్యంలో ప్రారంభించారు. మొదటి రోజు 149 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ను ఉపయోగించు కున్నట్టు ఎంపీడివో అమ్మి రాజు తెలిపారు. రెండు రోజుల పాటు ఈ ప్రక్రియ కొన సాగుతుందని తెలిపారు. కాగా పోలింగ్ ఏజెంట్లు సిద్ధం గా లేక పోవటం తో పోస్టల్ బ్యాలెట్లు 12 గంటల వరకు స్టార్ట్ కాలేదు. కాగా కొంత మంది నాయకులు తమకు పోస్టల్ బ్యాలెట్ల సమాచారం చెప్ప లేదని ఆరోపించారు. 15 ఎంపిటిసి స్థానాలకు అవసరమైన టేబుల్స్ వేసి ఏర్పాట్లు చేసారు.

బీరువాతో వినూత్న ప్రచారం



పి.గన్నవరం, నవంబర్ 2 (సత్య దిపిక ఉదయం) : పి.గన్నవరం మండలం ముంగండలో స్వతంత్ర అభ్యర్థి నక్కా వెంకటేష్ రిక్షాపై బీరువాను ఉంచి తిప్పుతూ తన ఎన్నికల గుర్తు బీరువా గుర్తుకు ఓటేయమని వినూత్నంగా అభ్యర్థిస్తున్న తీరు గ్రామస్థులు ఆశ్చర్య పరిచింది. ముంగండ రెండు ఎంపిటీసి స్థానాలకు గాను బరిలో వున్న అభ్యర్థులు ప్రచారంలో దూసుకుపోతున్నారు. రెండు స్థానాలను నియోజకవర్గ కూటమి పార్టీల పెద్దలు జనసేనకే కేటాయించారు. ముంగండ -1 ఎంపిటీసి స్థానానికి జనసేన పార్టీ అభ్యర్థిగా గిడ్డి ఆనందరావు, వైసీపి అభ్యర్థిగా రొక్కాల రాంబాబు, స్వతంత్ర అభ్యర్థిగా నక్కా వెంకటేష్ లు పోటీ చేస్తున్నారు. ముంగండ - 2 ఎంపిటిసి స్థానానికి జనసేన అభ్యర్థిగా నేలపూడి గోపాలకృష్ణ, వైసిపి అభ్యర్థిగా గోసంగి వరప్రసాద్ పోటీ చేస్తున్నారు. మంగళవారంతో ప్రచార గడువు ముగుస్తుండటంతో అభ్యర్థులు అందరూ తమ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా తమకు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్నారు. తమ తమ మద్దతు దారులను వెంటబెట్టుకుని ఇంటింటి ప్రచారం చేస్తున్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీ పి.వి.వి. నరసింహారావు



అనకాపల్లి పట్నం నవంబర్ 3:(సత్య దీపిక, ఉదయం) రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ పి.వి.వి. నరసింహారావు మంగళవారం క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించారు. సబ్ డివిజన్ పరిధిలోని అత్యంత సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించిన మాకవరం, తుమ్మపాల గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఆయన సంబంధిత పోలీసు అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ తనిఖీల్లో అనకాపల్లి టౌన్ ఎస్ఐ భాస్కరరావు, రూరల్ ఎస్ఐ రవికుమార్ మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.
ముఖ్య పరిశీలనలు మరియు ఆదేశాలు:
మౌలిక సదుపాయాల తనిఖీ: పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు, సీసీటీవీ నిఘా, ప్రవేశ మరియు నిష్క్రమణ మార్గాలు, భద్రతా ప్రమాణాలను డీఎస్పీ గారు క్షుణ్ణంగా పరిశీలించారు.కట్టుదిట్టమైన భద్రత: సమస్యాత్మక ప్రాంతాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా సమగ్ర నిఘా ఉంచాలని, రౌడీషీటర్లు మరియు గతంలో ఎన్నికల సంబంధిత కేసుల్లో ఉన్నవారిపై ప్రత్యేక నిఘా పెట్టాలని అధికారులను ఆదేశించారు.ఓటర్లలో భరోసా: గ్రామ ప్రజలు, ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు, భయభ్రాంతులకు గురికాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునేలా తగిన భద్రతా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.
?శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేసేవారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా డీఎస్పీ గారు హెచ్చరించారు. స్థానిక ప్రజలు కూడా ఎన్నికల నియమావళిని గౌరవిస్తూ, అనుమానాస్పద వ్యక్తులు లేదా అక్రమ కార్యకలాపాలు గమనిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

తాళ్లపూడిలో 30 పోలీస్ యాక్ట్ అమలు

- మూడు సెన్సిటివ్ గ్రామాలు
- పోలింగ్ కేంద్రల్లోకి ఓటర్ స్లిప్ ఐ.డి కార్డు మాత్రమే అనుమతి
- ఎస్సై రామకృష్ణ వెల్లడి



తాళ్లపూడి 2 నవంబర్ సత్యదీపిక ఉదయం:-
స్థానిక సంస్థ ఎన్నికల నేపథ్యం చట్టాలను ఉల్లంగిస్తే కఠిన చర్యలుంటాయని, ఎన్నికల్లో కేసు నమోదు అయితే ఇబ్బందులు ఎదుర్కొంటారని తాళ్లపూడి ఎస్సై టీ. రామకృష్ణ పేర్కొన్నారు. తాళ్లపూడి మండలంలో ఎన్నికల కోడ్ అమలులో ఉందని, 30 పోలీస్ యాక్ట్, 144 సెక్షన్ అమలులో ఉందని సభలు సమావేశాలు గుమిగూడి ఉండటాలు నిషేధం అన్నారు. ఎన్నికల నేపథ్యంలో 50 మంది పై బైండోవర్ కేసులు నమోదు చేశామని అన్నారు. మండలంలో అన్నదేవరపేట, వేగేశ్వరపురం, పెద్దేవం గ్రామాలను సెన్సిటివ్ గ్రామాలుగాను, మిగతా 8 గ్రామాలు సాధారణ పరిస్థితి వున్నా గ్రామాలుగా గుర్తించామన్నారు. ఈ నెల 5 న జరిగే ఎంపిటిసి, జెడ్పి.టీ.సి ఎన్నికల్లో ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా, వెబ్ కెమెరా, సిసి కెమెరాల నిఘాలో పోలింగ్ జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి సి.ఐ. భాజిలాల్ ఆధ్వర్యంలో
స్పెషల్ పార్టీ సహా 100 మంది పోలీస్ సిబ్బంది, ఎన్నికలకు కేటాయించారన్నారు. ఓట్లు వేసేందుకు వెళ్లేవారు పోలింగ్ కేంద్రాలకు కేవలం ఓటర్ స్లిప్, ప్రభుత్వ గుర్తింపు కార్డు తప్ప మరి వస్తువు అనుమతించరని, ఇంకుపెన్, కెమెరా, సెల్ ఫోన్ కానీ అనుమతించరని ఎస్సై పేర్కొన్నారు.యుత వాతావరణంలో నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునేలా తగిన భద్రతా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.?శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేసేవారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా డీఎస్పీ గారు హెచ్చరించారు. స్థానిక ప్రజలు కూడా ఎన్నికల నియమావళిని గౌరవిస్తూ, అనుమానాస్పద వ్యక్తులు లేదా అక్రమ కార్యకలాపాలు గమనిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీనివాసరావు విస్తృత ప్రచారం

అల్లవరం,) : అల్లవరం మండలం కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కుడిపూడి శ్రీనివాసరావు తన గెలుపే లక్ష్యంగా ప్రచారాన్ని ముమ్మరం చేశారు. మండలంలోని పలు ప్రాంతాల్లో ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలిసి తనకు మద్దతు తెలిపి గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో మమేకమవుతూ కాంగ్రెస్ పార్టీ విధానాలను వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. శ్రీనివాసరావు గెలుపు కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేస్తున్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొత్తూరు శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు వంటెద్దు బాబి, జిల్లా ఉపాధ్యక్షులు వాకపల్లి రాంబాబు, బీసీ నాయకులు రాయుడు వెంకటరమణ, మండల అధ్యక్షులు ఏలేశ్వరపు రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తాళ్లపూడిలో వైఖపా ఎన్నికల ప్రచార ర్యాలీ





తాళ్లపూడి 03 నవంబర్ సత్యదీపిక ఉదయం:-
తాళ్లపూడిలో ఎన్నికల ప్రచారం ముగింపు సమయానికి వైకాపా రెండు ఎంపిటిసి స్థానాల్లో నిలబడ్డ అభ్యర్థులుతో కలిసి తాళ్లపూడి వైకాపా వర్గీయలు మెయిన్ రోడ్డులో ర్యాలీ నిర్వహించారు. అభ్యర్థులు వనిమిరెడ్డి శ్రీను సతీమణి విజయ లక్ష్మి, మైగాపుల అంజ నేయులును వెంటబెట్టుకుని ఫ్యాన్ గుర్తుకు ఓటే యాలనీ కోరుతూ ప్రొర్థిస్తూ ప్రచారం సాగించారు.

కూటమి గెలుపే అభివృద్ధికి బాట

ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ




పి.గన్నవరం, నవంబర్ 2 (సత్య దీపిక ఉదయం) :
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం మండలంలోని ముంగండ గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా పి.గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ కూటమి బలపరిచిన జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ల నాయకత్వంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పలు కార్యక్రమాలను అమలు చేస్తున్నాయని తెలిపారు.
కూటమి తరఫున జడ్పీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న యర్ల సుబ్బలక్ష్మి, ముంగండ -1 ఎంపిటీసి అభ్యర్థి గిడ్డి ఆనందరావు,. ముంగండ - 2 అభ్యర్థి నేలపూడి గోపాలకృష్ణ లకు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తూ, వారికి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి బాటలు వేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

పిల్లి అనంతలక్ష్మి గెలుపు అభివృద్ధికి బాట

కాకినాడ, రూరల్ నవంబర్ 2 (సత్య దీపిక ఉదయం);
కాకినాడ రూరల్ మండలానికి జడ్పిటిసిగా పోటీ చేస్తున్న పిల్లి అనంతలక్ష్మి ని గెలిపిస్తే నియోజకవర్గం మరింత అభివృద్ధి చె0దను0దని మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ పేర్కొన్నారు .రమణయ్యపేటలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి దంపతులు ప్రజా సేవ చేయాలనే దృఢ సంకల్పంతో నిరంతరం
ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలపై స్పందిస్తున్నారని అన్నారు. 1999 - 2004 సంపర ఎమ్మెల్యేగా, 2014 - 2019 కాకినాడ గ్రామీణ శాసనసభ్యురాలుగా, రెండుసార్లు టీటీడీ బోర్డు సభ్యురాలిగా సేవలు అందించారని అన్నారు. ఒకవైపు ఎమ్మెల్యే నానాజీ మరోవైపు పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి సారధ్యంలో నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుంది కాబట్టి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అనంతలక్ష్మి ని అఖండ మెజార్టీతో గెలిపించవలసిందిగా అడబాల కోరారు.

కాస్ట్యూమ్ తో కాదు కాస్ట్ తో ఆశ్చర్యపరిచిన కరీనాకపూర్!



యాక్సెసరీస్ విషయానికి వస్తే.. షర్ట్, ఫ్యాంట్ ను కలుపుతూ నడుముకు ధరించిన డిజైనర్ ఎరుపు రంగు లెదర్ బెల్ట్ ధర సుమారుగా రూ.34,000 ఉంటుందని సమాచారం. దీఎ: మ్ఫిుస్ఫ్టబ =వసుఎ। 3 చీశీజ 2026 3:05ూవీ.ాష్ట్రుతీవ: కాస్ట్యూమ్ తో కాదు కాస్ట్ తో ఆశ్చర్యపరిచిన కరీనాకపూర్! ఇటీవల కాలంలో హీరోయిన్స్ ఎప్పటికప్పుడు తమ అందంతోనే కాదు కాస్ట్యూమ్స్ తో కూడా అందరి దృష్టిని ఆకట్టుకుంటున్నారు. ఈ క్రమంలోనే అందం, అభినయంతో, కాస్ట్యూమ్స్ తో కాకుండా ఆ కాస్ట్యూమ్ ధరలతో అందరినీ ఆశ్చర్యపరిచింది బాలీవుడ్ బ్యూటీ కరీనాకపూర్.. విలక్షణమైన నటనతో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సొంతం చేసుకున్న ఈ ముద్దుగుమ్మ.. నేరుగా తెలుగులో ఒక్క సినిమాలో కూడా నటించకపోయినా.. తన చిత్రాలను తెలుగులో డబ్బింగ్ చేసి ఇటు సౌత్ఆడియన్స్ ని కూడా బాగా ఆకట్టుకుంది. అలా పాన్ ఇండియా స్టార్ గా దూసుకుపోతున్న ఈమె.. తాజాగా మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇకపోతే తాజాగా ఈమె ధరించిన ఔట్ఫిట్ విషయానికి వస్తే.. స్టైలిష్ గా, ట్రెండింగ్ గా కనిపించినప్పటికీ.. దాని ధర తెలిసి అందరూ ఆశ్చర్యపోతున్నారు. మరి కరీనాకపూర్ తాజాగా ధరించిన దుస్తులు, యాక్సెసరీస్ వివరాలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. పవర్ డ్రెస్సింగ్ కు సరికొత్త నిర్వచనం చూపించిన కరీనాకపూర్.. పైస్లీ ప్రింట్ సిల్క్ షర్టు ధరించింది. ఇక దీని ధర అంచనా ప్రకారం సుమారుగా రూ.28,500 వరకూ ఉంటుంది. బాటమ్ లో బ్లాక్ లూజ్ ప్యాంట్ ధరించింది.ఇక దీని ధర సుమారుగా రూ.32,000 వరకు ఉంటుందని సమాచారం. ూఅబవతీఅంవఎవల్ యాక్సెసరీస్ విషయానికి వస్తే.. షర్ట్, ఫ్యాంట్ ను కలుపుతూ నడుముకు ధరించిన డిజైనర్ ఎరుపు రంగు లెదర్ బెల్ట్ ధర సుమారుగా రూ.34,000 ఉంటుందని సమాచారం. అలాగే తన స్టైలిష్ లుక్కును మరింత అందంగా తీర్చిదిద్దుకోవడానికి ఈమె చేతిలో పట్టుకున్న ఎరుపు రంగు లెదర్ పర్సు ధర సుమారుగా రూ.48,000 ఉంటుందని అంచనా. అలాగే ఈమె ధరించిన హై హీల్స్ చెప్పుల ధర ఏకంగా రూ .72,000 వరకు ఉంటుందని ఫ్యాషన్ ప్రియులు చెబుతున్నారు. కరీనాకపూర్ ధరించిన ఆభరణాల విషయానికి వస్తే.. బంగారు చెవి పోగులు ధరించిన ఈమె.. వీటి ధర ప్రస్తుతం ఉన్న మార్కెట్ విలువను బట్టి రూ.2,25,000 అని అంచనా.

సినిమా న్యూస్

గేమింగ్ రంగంలోకి సూపర్ స్టార్ మహేశ్ బాబు.. ‘టేక్‌డౌన్: జెనెసిస్’తో కొత్త ప్రయాణం!

టాలీవుడ్ సూపర్ స్టార్ మహేశ్ బాబు మరో కొత్త రంగంలోకి అడుగుపెట్టారు. ఇప్పటివరకు వెండితెరపై తన నటనతో ప్రేక్షకులను అలరిస్తున్న ఆయన.. ఇప్పుడు గేమింగ్ పరిశ్రమలోనూ తనదైన ముద్ర వేసేందుకు సిద్ధమయ్యారు. ముంబైకి చెందిన ప్రముఖ ఇంటరాక్టివ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ షార్ట్ గన్ గేమ్స్‌లో వ్యూహాత్మక పెట్టుబడిదారుగా చేరారు. ఈ భాగస్వామ్యంతో మహేశ్ బాబు వ్యాపార ప్రయాణంలో మరో ఆసక్తికరమైన అధ్యాయం మొదలైంది. సినిమాలతో పాటు వ్యాపార రంగాలపైనా ఆసక్తి చూపించే మహేశ్ బాబు.. ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తున్న గేమింగ్ పరిశ్రమలోకి రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కొత్త భాగస్వామ్యం ద్వారా గేమింగ్ రంగంలో తన ఉనికిని చాటుకోవాలని ఆయన భావిస్తున్నట్లు తెలుస్తోంది.మహేశ్ బాబు పెట్టుబడిదారుగా చేరిన షార్ట్ గన్ గేమ్స్ సంస్థ ‘టేక్‌డౌన్: జెనెసిస్’ పేరుతో ఓ యాక్షన్ అడ్వెంచర్ గేమ్‌ను అభివృద్ధి చేయనుంది. ఈ గేమ్‌కు సంబంధించిన పూర్తి వివరాలు ప్రస్తుతం వెల్లడికాలేదు. గేమ్ కథాంశం, ప్రత్యేకతలు, ఏయే వేదికల్లో అందుబాటులోకి వస్తుంది, విడుదల తేదీ వంటి అంశాలపై సంస్థ ఇంకా అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది. అలాగే ఈ సంస్థలో మహేశ్ బాబు ఎంత మొత్తాన్ని పెట్టుబడిగా పెట్టారనే వివరాలను కూడా వెల్లడించలేదు. ఆయన ఈ ప్రాజెక్టులో వ్యూహాత్మక పెట్టుబడిదారుగా భాగస్వామ్యం కావడం మాత్రమే ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం.



తెరపై గ్లామర్ క్వీన్..తెరవెనుక మాత్రం కంప్లీట్ హోమ్‌బాడీ!



తెరవెనుక నిశ్శబ్దమైన, సిగ్గరి స్వభావం కలిగిన సాధారణ వ్యక్తి దాగుంటాడని చాలా మందికి తెలియదు. బాలీవుడ్ గ్లామర్ క్వీన్‌గా పేరు తెచ్చుకున్న దిశ పటాని తన గురించి తాను చెబుతూ ప్రజలు తన గ్లామరస్ రూపాన్ని చూసి ఆశ్చర్యపోతుంటారని.. కానీ నిజ జీవితంలో తాను ఒక పూర్తి స్థాయి హోమ్‌బాడీ అని చెప్పడం విశేషం. కెమెరా ముందుకొస్తే చాలు తనలోని అద్భుతమైన నటి బయటకు వస్తుంది కానీ పబ్లిక్ ఈవెంట్లలో మాట్లాడాలంటే ఇప్పటికీ చిన్ననాటి సిగ్గు అలాగే ఉంటుందని పలు సందర్భాల్లో పేర్కొన్నారు. లైమ్‌లైట్‌లో జీవించడమే వారి నిత్య జీవితం అనుకుంటారు. కానీ ఇందుకు పూర్తి విరుద్ధంగా

మెగా ఫ్యామిలీలో పెళ్లి సందడి..



ూఖఅ ణబతీస్ఫ్రు ఎవయ । మెగా కుటుంబంలో మరోసారి పెళ్లి వేడుకల సందడి మొదలుకానుందా? సుప్రీం హీరో సాయి దుర్గా తేజ్ త్వరలోనే ఓ ఇంటివాడు కాబోతున్నారా? ప్రస్తుతం టాలీవుడ్‌లో, సోషల్ మీడియాలో ఇదే చర్చ నడుస్తోంది. సాయి దుర్గా తేజ్ పెళ్లికి సంబంధించిన వార్తలు అభిమానుల్లో ఆసక్తిని పెంచుతున్నాయి. అయితే ఈ విషయంపై ఇప్పటివరకు మెగా కుటుంబం నుంచి గానీ, ఆయన వ్యక్తిగత బృందం నుంచి గానీ అధికారిక ప్రకటన రాలేదు. సాయి దుర్గా తేజ్ నిశ్చితార్థం ఈ నెల 5న హైదరాబాద్‌లో జరగనున్నట్లు ప్రచారం సాగుతోంది. కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో ఈ వేడుకను ప్రైవేట్‌గా నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. అయితే ఆయన పెళ్లి చేసుకోబోయే అమ్మాయి ఎవరనే విషయాన్ని మాత్రం ఇప్పటివరకు వెల్లడించలేదు. కాబోయే జీవిత భాగస్వామికి సంబంధించిన వివరాలు గోప్యంగా ఉంచినట్లు ప్రచారం జరుగుతోంది.

ఇక నిశ్చితార్థంతో పాటు పెళ్లి తేదీ కూడా ఖరారైనట్లు వార్తలు వినిపిస్తున్నాయి. డిసెంబర్ 10న వివాహ వేడుక నిర్వహించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. పెళ్లి అనంతరం సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖులు, ఇతర అతిథుల కోసం ప్రత్యేకంగా రిసెప్షన్ ఏర్పాటు చేయనున్నట్లు కూడా వార్తలు వస్తున్నాయి. అయితే ఈ తేదీలు, వేడుకల వివరాలపై క్లారిటీ రావలసి ఉంది. సాయి దుర్గా తేజ్ పెళ్లి వార్తలు బయటకు రావడంతో మెగా అభిమానుల్లో ఉత్సాహం నెలకొంది. నిశ్చితార్థం ఎక్కడ జరుగుతుంది? ఆయనకు కాబోయే భార్య ఎవరు? పెళ్లికి మెగా కుటుంబంలోని ప్రముఖులంతా హాజరవుతారా? అనే ప్రశ్నలు అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. త్వరలోనే మెగా కుటుంబం నుంచి ఈ విషయంపై స్పష్టత వస్తుందని అభిమానులు ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం సాయి దుర్గా తేజ్ ‘సంబరాల ఏటి గట్టు’ సినిమాలో నటిస్తున్నారు. ఈ చిత్రంపై అభిమానుల్లో మంచి అంచనాలు ఉన్నాయి. సినిమా పనుల్లో బిజీగా ఉన్న ఆయన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన పెళ్లి వార్తలు ఇప్పుడు టాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారాయి. మరోవైపు టాలీవుడ్ యువ హీరో తేజ సజ్జా పెళ్లి వార్త కూడా ఇటీవల అభిమానుల్లో ఆసక్తిని పెంచింది. అమెరికాలో నివసిస్తున్న ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌ను ఆయన వివాహం చేసుకోబోతున్నట్లు ఇప్పటికే వెల్లడించారు. తమది పెద్దలు కుదిర్చిన వివాహమని తేజ సజ్జా తెలిపారు. తనకు కాబోయే భార్యకు సినిమా పరిశ్రమతో ఎలాంటి సంబంధం లేదని, ఆమె అమెరికాలో పెరిగారని, వారి కుటుంబం వ్యాపార రంగంలో ఉందని వివరించారు.

డాక్టర్ డూమ్ హవా: ‘అవెంజర్స్: డూమ్స్‌డే’ నుంచి కొత్త పోస్టర్లు విడుదల!



మార్వెల్ స్టూడియోస్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న భారీ చిత్రం ‘అవెంజర్స్: డూమ్స్‌డే’ పై ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల్లో మరియు అభిమానుల్లో అంచనాలు తారాస్థాయికి చేరాయి. ఈ క్రమంలో తాజాగా చిత్ర బృందం ఈ సినిమా నుంచి 5 సరికొత్త పోస్టర్లను విడుదల చేసింది. ఈ పోస్టర్లలో మార్వెల్ సినీ విశ్వంలోని అత్యంత శక్తివంతమైన ప్రతినాయకులలో ఒకరైన డాక్టర్ డూమ్‌ను ప్రధానంగా చూపించారు. భారీ తారాగణం, అద్భుతమైన యాక్షన్ సన్నివేశాలు, ఊహకందని మలుపులతో కూడిన కథాంశంతో ఈ చిత్రం ప్రేక్షకులకు సరికొత్త సినీ అనుభూతిని పంచేందుకు సిద్ధమవుతోంది. మార్వెల్ సినిమాల ప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ చిత్రం ఈ ఏడాది అత్యంత కీలకమైన మరియు భారీ సినీ వేడుకల్లో ఒకటిగా నిలవనుంది.ఈ చిత్రం 2026 డిసెంబర్ 17న భారతదేశంలోని థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. తెలుగు, హిందీ, ఇంగ్లీష్, తమిళ భాషల్లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.

PRINTED , PUBLISHED & " and OWNER By, "S.S.RAO," And PRINTED at JS PRINTRS D.NO.2/720-7/1, -URBAN COLONY,TOWN &MANDAL ATMAKUR,NANDYAL
Andhra Pradesh, pin: 518422, And Published At DOOR NO: 5-642,ABBIREDDY COLONY, KAMANAGURUVU VILLAGE,AMALAPURAM MANDAL, DR.B.R.AMBEDKAR KONASEEMA DISTRICT, ANDHRA PRADESH - 533201.,"Email ID," sdudayam@gmail.com" Editor & Pro S.S.RAOR.N.I. NO : APTEL/26/A4267 MOBILE NUMBER: 9440869757, 9160541579

శ్రీ వడ్డి పోలమాంబ అమ్మవారి దివ్య ఆశీస్సులు ఉండాలి: మల్లాడి రాజేంద్ర

కాకినాడ సిటీ , నవంబర్ 3, (సత్య దీపిక ఉదయం)

కాకినాడ నగరంలోని జగన్నాధపురం 29వ డివిజన్ రెల్లి వీధిలో




కొలువై ఉన్న శ్రీ వడ్డి పోలమాంబ అమ్మవారి జాతర మహోత్సవాల సందర్భంగా జనసేన పార్టీ కాకినాడ సిటీ నాయకులు మల్లాడి రాజేంద్ర ప్రసాద్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లాడి రాజేంద్ర మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో నగర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు ఎంతో ఇష్టమైన రెల్లి కులస్తులు బాగా అభివృద్ధి చెందాలని తమ పార్టీ ఎప్పుడూ కోరుకుంటుందన్నారు. జాతర మహోత్సవాల నిర్వహణకు జనసేన పార్టీ తరఫున రెల్లి కుల పెద్దలకు రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. జాతర మహోత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమంలో బండి లక్ష్మీనారాయణ, గబ్బర్‌లతో పాటు కూటమి నాయకులు ముత్యాల అనిల్ కుమార్, దళాయి అరుణ్ కుమార్, ముత్యాల దేవరాజు తదితర నాయకులు, యువతీ యువకులు పాల్గొన్నారు.

లాటరీలో అదృష్టం.. 35వ వార్డులో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి అరుణ విజయం!

పలాస, నవంబర్ 3 (సత్యదీపిక ఉదయం బ్యూరో శంకర్):

శ్రీకాకుళం జిల్లా పలాస--కాశీబుగ్గ మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాల్లో 35వ వార్డు ఉత్కంఠభరితంగా మారింది. ఈ వార్డులో తెలుగుదేశం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్



అభ్యర్థులకు సమానంగా 340 ఓట్లు రావడంతో విజేత ఎవరనే దానిపై ఆసక్తి నెలకొంది. దీంతో ఎన్నికల అధికారులు లాటరీ పద్ధతిలో విజేతను నిర్ణయించగా, వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ అభ్యర్థి అరుణ విజయం సాధించారు.35వ వార్డులో ఇరు పార్టీల అభ్యర్థులకు చెరో 340 ఓట్లు రావడంతో ఓట్ల లెక్కింపు అనంతరం ఫలితం ఉత్కంఠకు దారితీసింది. సమాన ఓట్లు రావడంతో నిబంధనల ప్రకారం లాటరీ పద్ధతిని అనుసరించి విజేతను నిర్ణయించారు. ఈ ప్రక్రియలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి అరుణ విజేతగా నిలిచారు.దీంతో చివరి వరకు కొనసాగిన ఉత్కంఠకు తెరపడింది. సమాన ఓట్లు వచ్చినప్పటికీ లాటరీ ద్వారా విజయం దక్కడంతో అరుణకు అనుకూలంగా ఫలితం వెలువడింది. పలాస--కాశీబుగ్గ మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాల్లో 35వ వార్డు ప్రత్యేక చర్చనీయాంశంగా నిలిచింది.

జిల్లాలో త్రాగునీటి సరఫరాపై ప్రత్యేక డ్రైవ్

- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య

మంచిర్యాల,నవంబర్ 3, సత్యదీపిక ఉదయం :

వేసవి కాలంలో ప్రజలకు నిరంతరాయంగా సురక్షిత త్రాగునీరు అందించేందుకు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పటిష్ట చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో గ్రామీణ నీటి సరఫరా ఈ.ఈ.వెంకటేష్,మిషన్ భగీరథ ఈ.ఈ. మధుసూదన్‌లతో కలిసి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు,డి.ఈ.లు, ఎ.ఈ.లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎల్‌నినో పరిస్థితులు, రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు నిరంతరాయంగా సురక్షిత త్రాగునీరు అందించేందుకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీ నుండి నుంచి డిసెంబర్ 31వ తేదీ వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా త్రాగునీటి సరఫరా, మౌలిక సదుపాయాల పనితీరును మెరుగుపరచడంతో పాటు, అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రిడ్, బల్క్ వాటర్ సప్లై పథకాల ద్వారా మున్సిపాలిటీలు, పట్టణ స్థానిక సంస్థలకు శుద్ధి చేసిన నీరు సక్రమంగా చేరేలా పర్యవేక్షించాలని, గ్రామీణ ప్రాంతాలలో ప్రతి గ్రామంలోని ప్రతి ఇంటికీ సురక్షిత త్రాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓవర్ హెడ్ సర్వీస్ రిజర్వాయర్లు, గ్రౌండ్ లెవల్ సర్వీస్ రిజర్వాయర్లు, మ్యాన్‌హోల్స్‌ను క్రమం తప్పకుండా శుభ్రపరచడంతో పాటు, నీటి ట్యాంకులకు క్లోరినేషన్ నిర్వహించాలని, అవసరమైన మేరకు బ్లీచింగ్ పౌడర్ వినియోగించి త్రాగునీటి నాణ్యతను నిర్ధారించాలని సూచించారు. కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని తెలిపారు. రానున్న వేసవి కాలంలో ప్రజలందరికీ సురక్షితమైన, నాణ్యమైన త్రాగునీటిని నిరంతరాయంగా అందించేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





రామాయణ కథ--శుద్ధ పరబ్రహ్మ స్వరూప సాక్షాత్కారసాధన సోపానములు

(గత సంచిక తరువాయి)

వారికి ఏ పదవీ వ్యామోహం, ఏ గొప్పలు, ఏ వేషభాషలు, చివరి పొగడ్తలు, ఎవరి సన్మానాలు, ఏ బిరుదులు, ఏ దీక్షానామములు అక్కరలేదు. 2 అదే విషయం భద్రాద్రిరామశతకంలో వ్రాశారు. మన సద్గురువులు ఆ పద్యం గొప్పగా చదివి వినిపిస్తారు. "సురుచిర శాంభవి చూడంగ చూడంగ చూడంగ చంద్ర సూర్యాగ్నులు వింద్రధనస్సు, నవరత్నముల భాతి, నక్షత్రముల రీతి బిరుసుగాల్చినయట్లు మెరుపు వలెను! మండు మంటల భంగి నిండు చీకటి బోలు పండు వన్నెల కాంతి యెండవలెను యిల జలమాదిగా యిట్లనేకంబు బుట్టి యణగిన పిమ్మట నమల మగుచు బట్టబయలైన బ్రహ్మంబు గట్టిగాను మేదిని లోపల గనుపడు వేత్తలకును... మన కథలో సాధకుడు (రాముడు) శరభంగాశ్రమములో అద్భుతంగా దర్శించాడు. అనగా సూర్యునిలాగ, చంద్రునిలాగ, దివ్యతేజస్సులతో వెలిగే, తెల్లని పెద్దమేఘంలాగ, చంద్రమం డలం... ఇలా వ్రాసినదంతా ఏమి తెలుపుచున్నది. సాధకుడు అన్ని సాధనలను సాధిస్తూ, సాధిస్తూ, ఆఖరుకు శరభంగాశ్రమం దశలో అనగా ముక్తి సాధించే దశకు చేరేటప్పటికి, శాంభవి ముద్రలో దర్శించే బట్టబయలైన బ్రహ్మంబు గట్టిగాను... దర్శించి ఎప్పుడూ వినినది, చూడనిదీ అయిన అద్భు తాన్ని దర్శించాడు. రామాయణకథ అంతరార్థం, భద్రాద్రిరామశతకం, భాగవత కృష్ణదేశికేంద్రుల తత్వాలు, అన్నీ కూడా సాధకుడు తన నిజస్వరూపాన్ని దర్శించే స్థితిని ఒకే రకంగా రచించి మనకు అందించారు. మరి ఏ సాధనావద్దు, చూసేదేముంది ఏమీ లేనిదానికి, ముద్రలూగిద్రలూ అన్నీ వట్టి కాకమ్మ కథలు అని వచించేవారు ఎందుకు సాంప్రదాయాన్ని సాధకులనూ తప్పుద్రోవపట్టిస్తున్నారో ఆ మర్మం వారికే తెలియాలి. కథలోకి వస్తే వేయించిన విత్తనాలు మొలకెత్తే శక్తి కోల్పోయినట్లుగా జనన మరణ శక్తిని కోల్పోయిన కర్మవాసనలు శరభంగాశ్రమం చేరిన జీవున్ని ఏమీ బంధించలేవు. భవబంధాలు ఈ సాధకునకు యుండవు. కావున ఈ స్థితి చేరుకున్న జీవుడు తిరిగి జన్మించడు. ఇదియే జన్మరాహిత్యం. ఆ రథం అంతరిక్షంలోనే యుంది అనగా జన్మకర్మవాసనారహితమైన జీవి భూసంబంధవాంఛలు వీడి ముక్తి మార్గంలో యుంటాడు అని అర్థం. చంద్రమండలం వలె, బాలసూర్యుడివలె ప్రకాశిస్తున్నది అనగా ఆ సాధకుని జీవి ఎంతో శాంతంగా, ఆనందంగా, జ్ఞానజ్యోతిని ప్రకాశింపచేస్తూ అజ్ఞాన తమస్సును పోగొట్టుతుంది అని అర్థం. ఇంద్రుడు శరభంగునితో మాట్లాడు తుండగా రాముడు లక్ష్మణునికి చూపించెను అనగా సాధకుడు మనసులేని స్థితిలో పరిశుద్ధమైన ప్రకాశవంతమైన తేజస్సు (ఎరుకలేని) గల స్థితిని పొందుతున్న అనగా జనన మరణ రాహిత్య స్థితిని పొందుతున్న సంగతి స్పష్టంగా ఆత్మలో ముక్తి మార్గాన్ని దర్శించి తాను తనలో నివాసనాబద్ధుడైన జీవునికి ఆ సంగతిని గుర్తింపచేయడమే రాముడు లక్ష్మణునికి చూపించెను అనే దానికి అంతరార్థం.

(ఇంకా ఉన్నది)

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ పి.వి.వి. నరసింహారావు



అనకాపల్లి ,సత్య దీపిక, ఉదయం

రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ పి.వి.వి. నరసింహారావు మంగళవారం క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించారు. సబ్ డివిజన్ పరిధిలోని అత్యంత సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించిన మాకవరం,తుమ్మపాల గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఆయన సంబంధిత పోలీసు అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ తనిఖీల్లో అనకాపల్లి టౌన్ ఎస్ఐ భాస్కరరావు, రూరల్ ఎస్ఐ రవికుమార్,ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు,సీసీటీవీ నిఘా, ప్రవేశ,నిష్క్రమణ మార్గాలు,భద్రతా ప్రమాణాలను డీఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు.సమస్యాత్మక ప్రాంతాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా సమగ్ర నిఘా ఉంచాలని,రౌడీషీటర్లు ,గతంలో ఎన్నికల సంబంధిత కేసుల్లో ఉన్నవారిపై ప్రత్యేక నిఘా పెట్టాలని అధికారులను ఆదేశించారు.గ్రామ ప్రజలు, ఓటర్లు ఎటువంటిప్రలోభాలకు, భయభ్రాంతులకు స్వేచ్ఛాయుత వాతావరణంలోనిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునేలా తగిన భద్రతా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేసేవారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామనిడీఎస్పీహెచ్చరించారు. స్థానిక ప్రజలు కూడా ఎన్నికల నియమావళిని గౌరవిస్తూ,అనుమానాస్పద వ్యక్తులు లేదా అక్రమ కార్యకలాపాలు గమనిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

చిన్న వయసులోనే ప్రతిభ చాటుతున్న చిన్నారి

తిరుపతి, నవంబర్ 3, (సత్యదీపిక ఉదయం ప్రతినిధి)

తాటితోపు, ఐ.ఐ.టి ఓలింపియాడ్ స్కూల్‌లో మొదటితరగతి చదువుతున్న చిన్నారి ఎం. చైత్ర లాస్య ఇటీవల జరిగిన పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచి ప్రథమస్థానంలో నిలిచింది. మరియు కాలిగ్రఫీలోనూ రెండవ స్థానం సంపాదించుకుంది. ఇలా వివిధ రంగాలలో చదువులోనూ ఆసక్తి చక్కని ప్రతిభ చూపిస్తున్న చిన్నారి విజయాలకు అధ్యాపకుల సహకారం కూడా చాలా వుంది అని భవిష్యత్తులో మరిన్ని విజయాలు సొంతం చేసుకునేలా పాపను ప్రోత్సహిస్తామని తల్లిదండ్రులు మహేశ్వరి చంద్రశేఖర్ సంతోషంతో తెలియజేసారు.



తాళ్లపూడిలో వైఖపా ఎన్నికల ప్రచార ర్యాలీ

తాళ్లపూడి 03 నవంబర్ సత్యదీపిక ఉదయం:

తాళ్లపూడిలో ఎన్నికల ప్రచారం ముగింపు సమయానికి వైకాపా రెండు ఎంపిటిసి స్థానాల్లో నిలబడ్డ అభ్యర్థులతో కలిసి తాళ్లపూడి వైకాపా వర్గీయులు మెయిన్ రోడ్డులో ర్యాలీ



నిర్వహించారు. అభ్యర్థులు వనిమిరెడ్డి శ్రీను సతీమణి విజయ లక్ష్మి, మైగాపుల ఆంజ నేయులును వెంటబెట్టుకుని ఫ్యాన్ గుర్తుకు ఓటే యాలనీ కోరుతూ ప్రార్థిస్తూ ప్రచారం సాగించారు.

పలాస పురపీఠంపై కూటమి జెండా!

చైర్‌పర్సన్‌గా వజ్జ గంగాభవాని ఘన విజయం.. 36 వార్డుల్లో 31 కూటమి ఖాతాలోకి!

పలాస, నవంబర్ 3
(సత్యదీపిక ఉదయం బ్యూరో శంకర్):

పలాస--కాశీబుగ్గ మున్సిపాలిటీ ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించింది. మున్సిపల్ చైర్‌పర్సన్ పీఠాన్ని కైవసం చేసుకోవడంతో పాటు మొత్తం 36 వార్డులకు గాను 31 వార్డుల్లో విజయకేతనం ఎగురవేసి తన ఆధిపత్యాన్ని చాటుకుంది. వైఎస్సార్‌సీపీ నాలుగు వార్డులకే పరిమితం కాగా, ఒక వార్డులో స్వతంత్ర అభ్యర్థి విజయం సాధించారు. కూటమి చైర్‌పర్సన్ అభ్యర్థి వజ్జ గంగాభవాని 8,845 ఓట్ల మెజారిటీతో గెలుపొందడం ఈ ఎన్నికల్లో ప్రధాన ఆకర్షణగా నిలిచింది.ఎన్నికల ప్రచారం ప్రారంభమైన నాటి నుంచి పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ప్రధాన పార్టీల అభ్యర్థులు ఓటర్లను ఆకట్టుకునేందుకు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటి ప్రచారాలు, నాయకుల పర్యటనలు,బహిరంగ సమావేశాలతో ఎన్నికల పోరు ఉత్కంఠభరితంగా సాగింది.తుది ఫలితాల్లో కూటమి అభ్యర్థులు భారీ సంఖ్యలో విజయం సాధించడంతో మున్సిపాలిటీలో కూటమికి స్పష్టమైన ఆధిక్యం లభించింది.మొత్తం 36 వార్డుల్లో 31 స్థానాలను కైవసం చేసుకోవడం ద్వారా మున్సిపల్ పాలనపై కూటమి తన పట్టును నిరూపించుకుంది. మరోవైపు



వైఎస్సార్‌సీపీ నాలుగు వార్డులకే పరిమితం కావడం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. స్వతంత్ర అభ్యర్థి ఒక వార్డులో విజయం సాధించారు.ఈ సందర్భంగా కాబోయే చైర్‌పర్సన్ వజ్జ గంగాభవాని మాట్లాడుతూ, తమపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన పలాస--కాశీబుగ్గ పుర ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తాను చైర్‌పర్సన్‌గా, కూటమి తరఫున పోటీ చేసిన కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించిన ఓటర్లకు ధన్యవాదాలు తెలియజేశారు. తాము చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందించిన సేవలే ఈ విజయానికి ప్రధాన కారణమని పేర్కొన్నారు.ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తామని ఆమె తెలిపారు. పట్టణంలో మౌలిక సదుపాయాల మెరుగుదల, రహదారులు, తాగునీటి సమస్యల పరిష్కారం, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించడం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన బాధ్యత నూతన పాలకవర్గంపై ఉంది.మొత్తంగా పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలు కూటమికి భారీ విజయాన్ని అందించగా, చైర్‌పర్సన్‌గా వజ్జ గంగాభవాని బాధ్యతలు చేపట్టనున్న నేపథ్యంలో పట్టణ అభివృద్ధిపై ప్రజల్లో అంచనాలు నెలకొన్నాయి. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చి, అన్ని వార్డుల ప్రజలకు సమాన ప్రాధాన్యంతో సేవలందించడం నూతన పాలకవర్గం ముందున్న ప్రధాన లక్ష్యంగా నిలవనుంది.

పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ ఫలితాలు 36 వార్డులకు గాను చైర్మన్ టీడీపీ టీడీపీ - 27,జనసేన - 03,బీజేపీ - 01 ఇండిపెండెంట్- 01 వైసీపీ - 04,పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా పోటీ చేసిన వారి ఓట్లు వివరాలు:టీడీపీ వజ్జ గంగాభవాని - 19,567వైసీపీ పీవీ పద్మజ - 10,716కాంగ్రెస్ పార్టీ:బద్రి సీతమ్మ యాదవ్: 157,ఇండిపెండెంట్ అభ్యర్థినిలు దువ్వాడ శ్రీజ: 2330 ,మన్యాల రమ్య: 513

జిల్లాస్థాయి క్రికెట్ ఎంపికలు .. మంత్రి వివేక్‌కు ఆహ్వానం

జైపూర్,నవంబర్ 03,సత్యదీపిక ఉదయం :

జైపూర్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ 0ఉన్నత పాఠశాలలో గురువారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లాస్థాయి క్రికెట్ ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్‌జిఎఫ్ కార్యదర్శి యాకూబ్ తెలిపారు. ఈ పోటీలు అండర్-14 విభాగంలో కేవలం బాలురకు మాత్రమే నిర్వహిస్తున్నట్లు పేర్కొన్న ఆయన, ఆసక్తి గల క్రీడాకారులు తమ సంబంధిత ధ్రువపత్రాలతో ఉదయం 9 గంటలకు మైదానానికి హాజరు కావాలని సూచించారు.మరోవైపు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ, ఉపాధ్యాయులు, దాతల విరాళాలతో పాఠశాలలో ప్రత్యేకంగా క్రికెట్ పిచ్, నెట్స్ ఏర్పాటు చేశామని, వీటిని ప్రారంభించేందుకు రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామిని ఆహ్వానించినట్లు వెల్లడించారు.ఈ ప్రాక్టీస్ నెట్స్ అందుబాటులోకి వస్తే గ్రామీణ ప్రాంత క్రీడాకారుల నైపుణ్యాలు మరింత మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

తుమ్మిడిహెట్టిపై
మహారాష్ట్రతో నిరంతర చర్చలు!
- బ్యారేజీ నిర్మాణానికి అవసరమైన అన్ని అంశాలపై సంప్రదింపులు కొనసాగించాలి- మహారాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలి- ప్రాజెక్టు పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం

హైదరాబాదు,నవంబర్ 03, సత్యదీపిక ఉదయం :



తుమ్మిడిహెట్టి బ్యారేజీ విషయంలో మహారాష్ట్రతో నిరంతరం సంప్రదింపులు జరపాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. ప్రధానంగా ముంపునకు సంబంధించిన పూర్తి వివరాలతో సిద్ధంగా ఉండాలని సూచించారు.ఇప్పటికే కుదుర్చుకున్న ఒప్పందాలు, ఇతర అంశాలకు సంబంధించిన పత్రాలను మహారాష్ట్ర ప్రభుత్వానికి అందజేయాలని చెప్పారు. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో కలిసి తుమ్మిడిహెట్టి బ్యారేజీ అంశంపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.మహారాష్ట్రతో ఇటీవల జరిపిన చర్చలు, సంబంధిత అంశాలపై ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. మహారాష్ట్రలో ముంపునకు గురయ్యే భూములకు తగిన పరిహారం చెల్లించడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు.ఇందుకోసం అవసరమైన నిధులను జాయింట్ అకౌంట్‌లో ఉంచడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. భూముల ముంపు విషయంలో మహారాష్ట్ర చేపట్టే సర్వేకు అభ్యంతరం లేదని తెలిపారు.మహారాష్ట్ర అధికారులకు కావాల్సిన సమాచారం ఎప్పటికప్పుడు అందించాలని సూచించారు.ఈ సమీక్షలో నీటిపారుదల సలహాదారు ఆదిత్యనాథ్ దాస్‌తో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఏక్తా దివస్ పరేడ్‌లో మంచిర్యాల జిల్లా ప్రతినిధులు
- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల, నవంబర్ 2, సత్యదీపిక ఉదయం :

గుజరాత్‌లోని ఏక్తా నగర్‌లో అక్టోబర్ 31న సర్దార్ వల్లభభాయ్ పటేల్ 151వ జయంతి సందర్భంగా కేంద్ర



హోంశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఏక్తా దివస్ పరేడ్‌లో మంచిర్యాల జిల్లాకు చెందిన 13 మంది ప్రతినిధులు పాల్గొని జిల్లాకు గుర్తింపు తీసుకువచ్చారని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో బృంద సభ్యులు కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ స్థాయి కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రం నుంచి 400 మంది హాజరుకాగా, మంచిర్యాల జిల్లా నుంచి 5 మంది పెద్దలు, 8 మంది విద్యార్థులకు అవకాశం లభించిందని. కలెక్టరేట్ పరిపాలన అధికారి, జిల్లా నోడల్ అధికారి దేశ్‌పాండే శ్రీనివాసరావు నేతృత్వంలో కుటుంబ సభ్యులు ఏక్తా దివస్ కార్యక్రమంలో పాల్గొన్నారని, బృందంలో రైతులు, వ్యాపారవేత్తలు, సర్పంచ్ లు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు ఉన్నారని తెలిపారు. దేశ ఐక్యత, సమగ్రత, జాతీయ భావం, సర్దార్ వల్లభభాయ్ పటేల్ ఆశయాల గురించి ఎన్నో విషయాలు తెలుసుకున్న విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గౌడ సంఘాల సభ్యులకు
కాటమయ్య కిట్లు పంపిణి

జైపూర్,నవంబర్03,సత్యదీపిక ఉదయం

గీత కార్మికుల ప్రాణరక్షణ కోసం ప్రభుత్వం కాటమయ్య కిట్లను అందిస్తోందని మంచిర్యాల ఆబ్కారీ సీఐ ఎస్. బాబా తెలిపారు. మంగళవారం జైపూర్ మండలం పౌనూర్‌లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద వేలాల, పౌనూర్, శివ్వారం గ్రామాలకు చెందిన 56 మంది గీత కార్మికులకు కిట్లను



పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ తాటి చెట్లు ఎక్కేటప్పుడు ప్రమాదాలు జరగకుండా ఈ కిట్లు రక్షణ కల్పిస్తాయని తెలిపారు. బీసీ సంక్షేమ అధికారి రాజేశ్వరి పర్యవేక్షణలో కార్మికులకు కిట్ల వినియోగంపై శిక్షణ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకుడు వేముల తిరుపతి గౌడ్, గ్రామాల పెద్దగౌడలు, ఎక్సైజ్ సిబ్బంది, గౌడ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

అమలాకుడియాలో వైఎస్సార్‌సీపీకి షాక్..టీడీపీలోకి 10 కుటుంబాలు చేరిక

పలాస,సత్యదీపిక ఉదయం బ్యూరో



పలాస మండలం అమలాకుడియా పంచాయతీ పరిధిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన 10 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌతు శిరీష వారికి టీడీపీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఇప్పటివరకు వైఎస్సార్‌సీపీలో కార్యకర్తలుగా కొనసాగిన పలువురు నాయకులు, వారి కుటుంబ సభ్యులు తెలుగుదేశం పార్టీలో చేరడంతో అమలాకుడియా పంచాయతీ పరిధిలో టీడీపీకి మరింత బలం చేకూరినట్లయింది. ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీలో చేరిన వారిని గౌతు శిరీష ఆత్మీయంగా స్వాగతించి, పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా పనిచేయాలని ఆకాంక్షించారు. గ్రామస్థాయిలో రాజకీయ సమీకరణాలు మారుతున్న నేపథ్యంలో పది కుటుంబాలు టీడీపీలో చేరడం స్థానికంగా ప్రాధాన్యం సంతరించుకుంది. కొత్తగా పార్టీలో చేరిన కార్యకర్తలతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.

అమలాకుడియా పంచాయతీకి చెందిన తలగాపు వెంకటరమణ, పాలాకి ధర్మారావు, లొగరాని ఈశ్వరరావు, ముప్పినేటి కోదండరావు, మణిగాం వెంకట్రావు, వల్లంగి సింహాచలం, మీగడ పార్వతీశం, రాయల రమేష్, బండి ఖగేశ్వరరావు, బూర్జు మల్లేష్ తదితరులు టీడీపీలో చేరిన వారిలో ఉన్నారు. ఈ చేరికలతో అమలాకుడియా పంచాయతీ పరిధిలో పార్టీ కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు అవకాశం ఏర్పడిందని టీడీపీ శ్రేణులు భావిస్తున్నాయి.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు - అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా హెచ్చరిక

అనకాపల్లి, నవంబర్ :03
(సత్యదీపిక ఉదయం బ్యూరో)



రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపట్టాలని, శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి అలసత్వం వహించవద్దని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పోలీసు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు తదితర పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ (జూమ్) ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎన్నికల బందోబస్తు, సమస్యాత్మక ప్రాంతాల్లో భద్రత, మున్సిపల్ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమగ్రంగా చర్చించి దిశానిర్దేశం చేశారు. సమగ్ర బందోబస్తు & సిబ్బంది వినియోగం: జిల్లాలోని ప్రతి ప్రాంతంలో శాంతిభద్రతల పరిస్థితిని నిరంతరం సమీక్షించాలి. ఎన్నికల విధుల్లో రెగ్యులర్ పోలీసు బలగాలతో పాటు ఎన్ఎస్ఎస్ మహిళా పోలీసులు, రిటైర్డ్ పోలీసు అధికారుల సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలి. సిబ్బందికి అవసరమైన వాహనాలు, ఇతర వసతులను ముందస్తుగా సిద్ధం చేయాలి.ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కలిగించే అనుమానితులు, ట్రబుల్ మాంగర్లను ముందస్తుగా గుర్తించి పోలీస్ స్టేషన్లలో బైండోవర్ చేయాలి. ప్రజలకు పోలీస్ భరోసా కల్పించేందుకు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్ (మైకులు), పోలీసు పైరన్లను విరివిగా ఉపయోగించాలి. హైపర్ సెన్సిటివ్, సెన్సిటివ్ గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి బందోబస్తు పటిష్టం చేయాలి. అక్కడ విధులు నిర్వర్తించే సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు (ప్రొపర్ బ్రీఫింగ్) ఇవ్వాలి.అన్ని రూట్లలోని మొబైల్ టీమ్స్ నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ రద్దీ ప్రాంతాల్లో ఉండాలి. అనకాపల్లి, పాయకరావుపేట వంటి మేజర్ మండలాలు, పెద్ద సెగ్మెంట్లలో ఏ విధమైన ఘటనలు జరగకుండా అదనపు స్ట్రైకింగ్ ఫోర్సులను సిద్ధంగా ఉంచాలి. ఎటువంటి రాజకీయ పక్షపాతం లేకుండా, పూర్తి సమన్వయంతో విధులు నిర్వర్తించాలి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి.

విజయ యాత్రలపై ఆంక్షలు: ఈ రోజు వెలువడిన మున్సిపల్ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో ఎలాంటి ఘర్షణలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలి. అనుమతి లేని విజయోత్సవ ర్యాలీలు, సభలపై కఠిన నిఘా ఉంచాలి. పోలింగ్ ముగిసేవరకు స్టేషన్లలోనే విధులకు హాజరు: పోలింగ్ ముగిసి, తదుపరి ఆదేశాలు వచ్చే వరకు సంబంధిత అధికారులు, సిబ్బంది ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలోనే అందుబాటులో ఉండాలి.ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, నిష్పక్షపాతంగా జరిగేలా ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలీసు యంత్రాంగానికి సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

నా అధిష్టానం నా గ్రామ ప్రజలే సోంపల్లి గ్రామ ఎంపీటీసీ స్వతంత్ర అభ్యర్థి తెన్నేటి విజయ్ భాస్కర్ కుమార్

రాజోలు ,సత్య దీపిక ఉదయం:



యూనివర్సిటీ విద్యార్థిగా సామాజిక సమస్యలపై పోరాటం (ఫైల్ ఫోటో)

నా అధిష్టానం నమ్మిన దైవం మరియు నా గ్రామ ప్రజలే అని అన్నారు సోంపల్లి గ్రామ ఎంపీటీసీగా పోటీ చేస్తున్న స్వతంత్ర అభ్యర్థి తెన్నేటి విజయ్ భాస్కర్ కుమార్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2000 లొ జర్నలిస్ట్ వృత్తిలోకి వచ్చానని, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సబితా ఇంద్రారెడ్డి 2006 లొ ఇంచార్జ్ మంత్రిగాను, జక్కంపూడి రామ్మోహన్ రావు రోడ్లు భవనాల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు రాజోలు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లొ విలేఖరులకు ఏర్పాటు చేసిన అల్పాహార విందులో ఇద్దరు మంత్రులతో మాట్లాడి పాశర్లపూడి బోడసకుర్రు బ్రిడ్జి మంజూరు చేయించానని, రాజోలు ఆర్టిసి బస్ డిపో కొవ్వూరు నిడదవోలు డిపోలు ఎత్తేసినట్లు ఎత్తేస్తుంటే రాజోలు డిపో రాజోల్లో కొనసాగేందుకు రాజోలు విలేఖరిగా అప్పటి సీఎం దృష్టికి తీసుకెళ్లి డిపోను ఎత్తేయకుండా అపానని అప్పటి డిపో కార్మికులు నేటికీ కొందరు కొనసాగుతున్నారని ఆర్టీసీలొ కార్మికులు జరుపుకునే కార్యక్రమాలకు ఆహ్వానించటం జరుగుతుందని అన్నారు. అప్పటి విశాఖపట్నం జిల్లా మంత్రితో పాటు విశాఖ ప్రెస్ క్లబ్‌లొ రాష్ట్ర సమస్యలపై గళం ఎత్తానని అన్నారు. ముంబై నగరంలో 2008 లొ జరిగిన ఉగ్రవాదుల దాడిపైనా , భారత్ ఇంటెలిజెన్స్ బ్యూరో, ఎన్.ఎస్.జి., రా సంస్థలు సమన్వయం, దేశ భద్రతపై పార్లమెంటరి హోం ఏఫైర్స్ కమిటీతో కలసి ఏవిధంగా పని చేయాలి అనే అంశాలు మాట్లాడినందుకు ఆంధ్రవిశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ నుండి ప్రశంసపత్రం అందుకున్నానని అన్నారు. బి.ఎ.,బి.ఇడి., ఎం.ఎ. పూర్తి చేసిన తర్వాత పి.హెచ్.డి. ద్వారా పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ లొ పంచాయతీ రాజ్ పై పరిశోధన చేస్తున్నానని, తెలిపారు. ఏ రాజకీయ పార్టీ నుండి పోటీ చేయకుండా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నందున ఆయనకు బాస్ గా గ్రామ ప్రజలే ఉంటారని అన్నారు. గ్రామంలో ప్రతి సమస్య పరిష్కారం చేసేందుకు కృషి చేస్తానని, గ్రామ వాలంటీర్ గా గ్రామ ప్రజలు ఇళ్ల వద్దకే వెళ్లి అర్హులందరికీ రేషన్ కార్డు, హౌస్ సైట్, కార్పొరేషన్ లోన్స్, పింఛన్, వికలాంగులకు వాహనాలు వగైరా అన్ని మౌళిక సదుపాయాలు గ్రామ ప్రజలకు అందేలా కృషి చేస్తానని, గ్రామంలో డ్రాప్ అవుట్స్ (చదువులేని బాల బాలికలు) ఒక్కరు కూడా లేకుండా చేస్తానని అన్నారు. గ్రామంలో పడ్డ వర్షం నీరు ప్రధాన మేజర్ డ్రైన్ లోకి వెంటనే చేరుకునేలా చేసి, మేజర్ డ్రైన్ పై బల్లలు వేయిస్తానని, నీరు నిల్వ లేని గ్రామంగా చేస్తానని, రోడ్లు లేని వీధులకు నాణ్యమైన సిసి రోడ్డు వేయిస్తానని, కరెంట్, తుపాన్ లతో సంభందం లేకుండా నిత్యం వెలిగే సోలార్ లైట్ లు గ్రామ ప్రజలు ఇళ్ల ముందే వేయిస్తానని, అన్నారు. గ్రామ ప్రజలకు సామాజిక భవనం, పౌరులకు, విద్యార్థులకు, నిరుద్యోగులకు, స్టడీ మెటీరియల్, లైబ్రరీ, వైఫై సౌకర్యాలు కల్పిస్తానని అన్నారు. ముఖ్యంగా గ్రామ ప్రజలకు ఏదైనా ఆరోగ్య విషయంలో ఎమర్జెన్సి కోసం నిత్యం సోంపల్లి గ్రామ పరిధిలోనే ఉండేలా ఒక మినీ అంబులెన్సు అందుబాటులో ఉండేలా చేస్తానని అన్నారు. సోంపల్లి గ్రామంలో చేయవలసిన పనులు మౌళిక సదుపాయాలు, సౌకర్యాలు అమలుకు కొన్ని దాతల సహాయంతోనూ, మిగిలినవి ఎంపీటీసీ నిధులు, రాష్ట్ర ప్రభుత్వ నిధులు సిఎస్ఆర్ నిధులు వివిధ రకాల నిధులు సమకూర్చి సోంపల్లి గ్రామంను ఒక స్మార్ట్ విల్లేజ్ గా, ఆదర్శ గ్రామంగా, జిల్లా రాష్ట్రంలొ ఒక నమూనా గ్రామంగా చేస్తానని అన్నారు. సోంపల్లి గ్రామ ప్రజలు అక్టోబర్ 5 వ తేదీన జరిగే స్థానిక గ్రామ ఎన్నికలలో బేలెట్ లొ తెన్నేటి విజయ్ భాస్కర్ కుమార్ అనే పేరు ఎదురుగా కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించి మంచి మార్పుకు అభివృద్ధికి పౌండేషన్ వేయాలనన్నారు. స్వతంత్ర అభ్యర్థిగా గుర్తు వచ్చే వరకు ఎదురుచూడటం, సమయభావం, వాతావరణం పరిస్థితిలు వంటి కారణాలువల్ల అందరిని వ్యక్తిగతంగా కలవలేదని దయచేసి సోంపల్లి గ్రామ ప్రజలు అర్థం చేసుకుని కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని సోంపల్లి గ్రామ స్వతంత్ర ఎంపీటీసీ అభ్యర్థి తెన్నేటి విజయ్ భాస్కర్ కుమార్ సోంపల్లి గ్రామ ప్రజలను కోరారు.

అధిక ధరకు బియ్యం అమ్మకాలు జరిపితే
కఠిన చర్యలు
- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల ప్రతినిధి, నవంబర్ 3, సత్యదీపిక ఉదయం :

అధిక ధరలకు బియ్యం విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



అన్నారు. మంగళవారం జిల్లాలోని మంచిర్యాల పట్టణం మెయిన్ రోడ్డులో ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు లోబడి బియ్యం విక్రయాలు జరిపేందుకు వీలుగా శ్రీనాథ్ ట్రేడర్స్ వారు నూతనంగా ఏర్పాటు చేసిన బియ్యం అమ్మకాల అవుట్ లెట్ ను ఇన్చార్జి జిల్లా పౌర సరఫరాల అధికారి, సంబంధిత అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన గరిష్ట ధరలకు మించి అమ్మకాలు జరుపకూడదని, నిబంధనలను ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. బి.పి.టి, హెచ్.ఎం.టి. తదితర రకాల బియ్యంను ప్రభుత్వ నిర్దేశిత ధరలకు అందించేందుకు గజానన్ ఇండస్ట్రీస్ ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. ఎల్ నినో ప్రభావం వల్ల ప్రస్తుతం మార్కెట్ లో నెలకొని ఉన్న పరిస్థితుల నేపథ్యంలో బియ్యం వ్యాపారులు, ట్రేడర్లు అందరూ మానవతా దృక్పథంతో వ్యవహరిస్తూ ప్రజలకు బియ్యం ధరలను అందుబాటులో ఉంచాలని, ప్రభుత్వ నిర్ణీత ధరకే విక్రయాలు జరిగేలా రెవెన్యూ, పౌర సరఫరాల శాఖల అధికారులతో ఆకస్మిక తనిఖీల కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, తనిఖీల కోసం వచ్చే బృందాలకు వ్యాపారులు, ట్రేడర్లు సహకరించాలని తెలిపారు. 26 కిలోల బరువుతో కూడిన ప్రీమియం క్వాలిటీ బి.పి.టి. రా రైస్ బ్యాగ్ ను 1430 రూపాయలు, హెచ్.ఎం.టి స్టీమ్ రకం బియ్యం బస్తా 1898 రూపాయల చొప్పున అవుట్ లెట్ ద్వారా నిబంధనల ప్రకారం విక్రయాలు జరుపుతామని నిర్వాహకులు తెలిపారు. పట్టణంలోని చున్నంబట్టివాడ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించి, పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, విద్యాసంస్థల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి
-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల/ జైపూర్ /చెన్నూర్,సత్యదీపిక ఉదయం :

జైపూర్ మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర విద్యాలయాన్ని సందర్శించి తరగతి గదులు, వంటశాల, విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతను పరిశీలించారు. నిర్ణీత మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక



ఆహారం అందించాలని, హాజరు రిజిస్టర్‌ను తనిఖీ చేసి ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ విధులకు హాజరు కావాలని సూచించారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి వంటశాలను పరిశీలించారు. విద్యార్థినులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ఇంటర్మీడియట్ ఎంపిసి విద్యార్థులకు గణిత బోధన జరుగుతున్న తీరును పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యాసన సామర్థ్యాలను తెలుసుకున్నారు. విద్యార్థినులకు మంజూరైన పడకలు, పరుపులను పరిశీలించి, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.

అనంతరం చెన్నూర్ మున్సిపాలిటీలో అమృత్ 2.0 పథకం క్రింద చేపడుతున్న అభివృద్ధి పనులను మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ తో కలిసి పరిశీలించి, పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. చెన్నూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్‌ను తనిఖీ చేసి, ఉపాధ్యాయులు సమయానికి విధులకు హాజరుకావాలని, విద్యార్థుల హాజరు శాతం, పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి నిర్మాణంలో ఉన్న అదనపు తరగతి గదుల పనులను పరిశీలించారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. వంటశాలను పరిశీలించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థినులకు నిర్ణీత మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థినులకు మంజూరైన పడకలు, పరుపులను పరిశీలించి, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



Regd.No.197/2012

SRI SAI VRUDDHA ASHRAMA WELFARE SOCIETY

జాతీయ తెలుగు దినపత్రిక

సత్య దీపిక

ఉదయం

www.satyadeepikaudayam.com

తెలంగాణ ప్రజల గొంతుక ..నిజాలు వెలుగుల్లోకి

తుమ్మిడిహెట్టిపై మహారాష్ట్రతో

నిరంతర చర్చలు!

- బ్యారేజీ నిర్మాణానికి అవసరమైన అన్ని అంశాలపై సంప్రదింపులు కొనసాగించాలి- మహారాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలి - ప్రాజెక్టు పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం



6లో

విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన కలెక్టర్ రాజర్షి షా


- గుడిహత్నూర్ మోడల్ స్కూల్‌లో ఆకస్మిక తనిఖీ.. విద్యా ప్రమాణాలు, మౌలిక వసతుల పరిశీలన



8లో

భూముల రీసర్వే, భూ భారతి పెండింగ్ దరఖాస్తులను

నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి



- రాష్ట్ర భూ పరిపాలన ప్రధాన కమిషనర్ లోకేష్ కుమార్

మంచిర్యాల ప్రతినిధి,సత్యదీపిక ఉదయం

భూముల రీ సర్వే, భూభారతి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని భూ పరిపాలన ప్రధాన కమిషనర్ లోకేష్ కుమార్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ లోని భూ పరిపాలన ప్రధాన కమిషనర్ కార్యాలయం నుండి వీడియో



కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు (రెవెన్యూ), కలెక్టరేట్ పరిపాలన అధికారులతో విజిలెన్స్ కేసుల పురోగతి, భూదాన్ భూములు, భూముల రీ-సర్వే పురోగతి, హైకోర్టు కేసులు, భూ భారతి పథకంలో పాత, కొత్త పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం, భూసేకరణకు సంబంధించిన అంశాలు, యూ ఎల్ సి భూములు, జీఓ నం.59, 76, 118 కింద పెండింగ్‌లో ఉన్న భూముల క్రమబద్ధీకరణ దరఖాస్తుల పురోగతి అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర భూ పరిపాలన ప్రధాన కమిషనర్ మాట్లాడుతూ భూదాన్ భూములకు సంబంధించిన నివేదిక, భూముల రీసర్వే ప్రక్రియ పురోగతి, న్యాయస్థానాలలో పెండింగ్‌లో ఉన్న భూ సంబంధిత కేసులు, భూసేకరణ అంశాలపై జిల్లాల వారీగా సమీక్షించారు. యు ఎల్ సి భూములు, జి.ఓ. 59, 76, 118 క్రింద పెండింగ్‌లో ఉన్న క్రమబద్ధీకరణ దరఖాస్తుల స్థితిగతులను సమీక్షించి సంబంధిత దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూ భారతి కార్యక్రమంలో భాగంగా పాత, కొత్త పెండింగ్ దరఖాస్తులకు సంబంధించి క్షేత్రస్థాయిలో విచారణ చేసి, రికార్డులను అనుసరించి వేగవంతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. విజిలెన్స్, ఇంటెలిజెన్స్ విభాగాలకు సంబంధించిన కేసుల పురోగతి వేగవంతం చేయాలని, భూ పరిపాలనకు సంబంధించిన పెండింగ్ అంశాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, రికార్డులను సక్రమంగా నిర్వహించి, నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు.

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో ఎంపిక చేసిన గ్రామాలలో రీ సర్వే పనులు సమర్థవంతంగా కొనసాగుతున్నాయని, భూభారతి పెండింగ్ దరఖాస్తులు నిబంధనల ప్రకారం నిర్ణీత గడువులోగా అధికారుల సమన్వయంతో పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. జి.ఓ. 59, 76, 118 క్రింద ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణను వేగవంతం చేసి గడువులోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మోతిరాం, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎ.డి. శ్రీనివాస్, కలెక్టరేట్ పరిపాలనాధికారి శ్రీనివాసరావు దేశ్‌పాండే,బి,డి సెక్షన్ల సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీలు

- అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు
- మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్

మంచిర్యాల,సత్యదీపిక ఉదయం :

మంచిర్యాల జోన్ పరిధిలోని నస్పూర్ పోలీస్ స్టేషన్ పరిధి సిర్రే కాలనీలో సోమవారం అర్ధరాత్రి మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు.శ్రీరాంపూర్ సీఐ అశోక్, ఎస్ఐ తహసీనుద్దీన్‌లతో కలిసి డీసీపీ తనిఖీలు నిర్వహిస్తూ రౌడీషీటర్లు,సస్పెక్ట్ షీట్ ఉన్న వ్యక్తులతో పాటు అర్ధరాత్రి వేళల్లో అనవసరంగా వాహనాలపై తిరుగుతూ అనుమానాస్పదంగా కనిపించిన యువకులను గుర్తించి విచారించారు.ఈ సందర్భంగా డీసీపీ వారికి కౌన్సెలింగ్ నిర్వహిస్తూ,రాత్రి వేళల్లో అనవసరంగా సంచరిస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడవద్దని హెచ్చరించారు. అనుమానాస్పద కార్యకలాపాలకు పాల్పడినా, నేరప్రవృత్తిని కొనసాగించినా ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కేసులు నమోదు చేయడంతో పాటు, నేరాల తీవ్రతను బట్టి రౌడీషీట్లు తెరిచి కఠిన చర్యలు తీసుకుంటామని డీసీపీ హెచ్చరించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు నిరంతరం నిఘా కొనసాగిస్తారని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని డీసీపీ తెలిపారు.



యువత అన్ని రంగాలలో

రాణించాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల ప్రతినిధి,సత్యదీపిక ఉదయం :

యువత అన్ని రంగాలలో ముందుండాలని, దేశ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యువజనోత్సవాలు--2026 కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా స్థాయి యువజనోత్సవాలలో భాగంగా జానపద నృత్యాలు, జానపద గీతాలు, వీధి నాటకాలు, చిత్రలేఖనం, కవితా పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ పోటీలలో యువతీ, యువకులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారని, ఇలాంటి పోటీలు యువతలో దాగి ఉన్న సృజనాత్మకత, కళా నైపుణ్యాలను వెలికితీసేందుకు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. జిల్లా స్థాయిలో ఆయా విభాగాలలో ప్రథమ స్థానంలో నిలిచిన విజేతలకు రాష్ట్ర స్థాయిలో నిర్వహించే పోటీలలో పాల్గొనే అవకాశం కల్పించడం జరుగుతుందని, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారు జాతీయ స్థాయిలో పాల్గొనే అవకాశం పొందుతారని తెలిపారు. జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి పురస్కారాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య మాట్లాడుతూ యువతలోని సృజనాత్మకత, కళా నైపుణ్యాలను వెలికితీసేందుకు యువజనోత్సవాలు మంచి వేదికగా నిలుస్తాయని తెలిపారు. యువతీ యువకులు జిల్లా, రాష్ట్ర స్థాయిలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు.జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు మాట్లాడుతూ జిల్లా స్థాయి యువజనోత్సవాలలో పాల్గొంటున్న విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచి, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో రాణించాలని ఆకాంక్షించారు. యువత తమలోని నైపుణ్యాలను పెంపొందించుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో అధికారులు, సామాజిక సేవా కార్యక్రమాలలో విశేషంగా సేవలందించిన యువజన సంఘాల ప్రతినిధులను సన్మానించారు.అనంతరం వివిధ కేటగిరీలలో పోటీలలో పాల్గొని మొదటి మూడు స్థానాలలో నిలిచిన విజేతలకు జ్ఞాపికలు అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి హనుమంత రెడ్డి, షెడ్యూల్డ్ కులములు అభివృద్ధి శాఖ అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా మాధ్యమిక విద్యాధికారి అంజయ్య, జిల్లా ఉపాధి కల్పనా శాఖ అధికారి రవికృష్ణ, సంబంధిత అధికారులు, యువతీ, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇందారం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

జైపూర్,సత్యదీపిక ఉదయం


జైపూర్ మండలం ఇందారం ఏకే-1పీ మైన్ క్రాస్ రోడ్డు వద్ద మంగళవారం రోడ్డు ప్రమాదం జరిగింది. బొగ్గు లోడుతో వెళ్తున్న లారీ ద్విచక్రవాహనాన్ని ఢీకొనడంతో బెజ్జాల గ్రామానికి చెందిన ఇన్నంనేని ముత్యంరావు (55) తీవ్రంగా గాయపడ్డాడు.వివరాల ప్రకారం ముత్యంరావు ప్రస్తుతం పెద్దపల్లి జిల్లా సుందిల్లలో నివాసముంటూ, పని నిమిత్తం తన స్వగ్రామమైన బెజ్జాలకు ద్విచక్రవాహనంపై వెళ్తున్నాడు. ఈ క్రమంలో ఇందారం ఏకే-1పీ మైన్ క్రాస్ రోడ్డు వద్దకు చేరుకోగానే శ్రీరాంపూర్ వైపు బొగ్గు లోడుతో వెళ్తున్న లారీ అతడి బైక్‌ను ఢీకొట్టింది. దీంతో అతడి ఎడమ కాలు తీవ్రంగా దెబ్బతిని విరిగిపోయింది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అంబులెన్స్ సిబ్బంది క్షతగాత్రుడిని మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జైపూర్ ఎస్సై భూమేష్ తెలిపారు.

ఉద్యానవన పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి

- ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటితో అధిక దిగుబడినిచ్చే పంటల సాగును ప్రోత్సహించాలి
- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ ప్రతినిధి,సత్యదీపిక ఉదయం :

ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో వర్షపాతం తగ్గి నీటి కొరత ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని, రైతులు తక్కువ నీటితో సాగు చేసుకునే ఉద్యానవన పంటల వైపు మొగ్గు చూపేలా అధికారులు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉద్యానవన శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ప్రస్తుతం సాగవుతున్న ఉద్యానవన పంటలు, వాటి విస్తీర్ణం, రైతులకు అందిస్తున్న ప్రోత్సాహకాలు, సూక్ష్మ సేద్య పద్ధతుల అమలుపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మారుతున్న వాతావరణ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు నీటి వినియోగాన్ని తగ్గించుకుంటూ వ్యవసాయం చేసేలా ప్రోత్సహించాలన్నారు. సంప్రదాయ పంటలతో పాటు ఉద్యానవన పంటల సాగు వల్ల కలిగే ప్రయోజనాలు, దీర్ఘకాలిక ఆదాయ అవకాశాలపై రైతులకు వివరించాలని సూచించారు. ముఖ్యంగా బిందు సేద్యం, తుంపర సేద్యం వంటి సూక్ష్మ సేద్య పద్ధతులను విస్తృతంగా ప్రోత్సహించాలని తెలిపారు. తక్కువ నీటితో పంటలకు అవసరమైన తేమను అందించడం ద్వారా నీటిని పొదుపు చేయడంతో పాటు సాగు ఖర్చులను తగ్గించుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఉద్యానవన పంటలు సాగు చేసేందుకు ఆసక్తి చూపే రైతులను గుర్తించి, వారికి అవసరమైన సాంకేతిక సలహాలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, బిందు సేద్య పరికరాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో ఉద్యానవన పంటల సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని, గ్రామాల వారీగా రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. రైతులు నీటి లభ్యత, నేల స్వభావం, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకునేలా ఉద్యానవన శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో మార్గదర్శనం చేయాలని స్పష్టం చేశారు.రైతులు తక్కువ నీటితో స్థిరమైన ఆదాయం పొందేలా ఉద్యానవన పంటల సాగును ప్రోత్సహించడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి రమణ, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఇళ్ల స్థలాల సాధనకై జేఎన్జే సొసైటీ సభ్యుల ధర్నా







-పేట్ బషీరాబాద్, నిజాంపేట్ స్థలాలే ఇవ్వాలని డిమాండ్
జర్నలిస్టుల ఇళ్లస్థలాల పై జాప్యం తగదు -ప్రత్యేక జీవో ద్వారా స్థలాలు కేటాయించాలి
టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్

హైదరాబాద్, నవంబర్ 03,సత్యదీపిక ఉదయం

ఇళ్ళస్థలాల కోసం పద్దెనిమిదేళ్ళుగా ఎదురు చూస్తున్న జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ సభ్యులు తమకు ఇకనైనా ప్రభుత్వం ఇళ్ళస్థలాలిచ్చి న్యాయం చేయాలని కోరుతూ మంగళవారం ఇందిరాపార్కు వద్ద ధర్నా చేశారు. జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ(టీమ్ జేఎన్ జే) ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో సొసైటీ సభ్యులతో పాటు పలువురు జర్నలిస్టు సంఘాల నాయకులు, సీనియర్ పాత్రికేయులు పాల్గొన్నారు. ఈ ధర్నాలో పలువురు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ నాయకులు పాల్గొని సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం జాప్యం చేయడం సరైంది కాదని అన్నారు. 18 ఏళ్ళ క్రితం జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీకి పేట్ బషీరాబాద్, నిజాంపేట్ లలో కేటాయించి స్థలాలను ఆ సొసైటీ సభ్యులకు ఇవ్వకుండా ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం అన్యాయమని ధ్వజమెత్తారు.జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశంపై ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేయాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ స్థలాలు కేటాయించేలా ప్రత్యేక జీవో జారీ చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు కావస్తున్నా, జర్నలిస్టులకిచ్చిన ఇళ్ల స్థలాల హామీని అమలు చేయకపోవడం బాధాకరమని అన్నారు. 18 ఏళ్ల క్రితం ప్రభుత్వానికి కోట్లాది రూపాయలు చెల్లించి ఇళ్ల స్థలాల కోసం ఇంతకాలం ఎదురుచూస్తున్న జేఎన్‌జే హౌసింగ్ సొసైటీ సభ్యులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో నిజాం పేటలో సర్వే నంబర్ 332లో 32 ఎకరాలు, పేట్ బషీరాబాద్ సర్వే నెంబర్ 25/2 లో 38 ఎకరాల భూమి కేటాయించారని, ఈ భూమిని ఇప్పుడు ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం జర్నలిస్టుల ఆశలపై నీళ్లు చల్లడమేనని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చిందని, అంతేకాకుండా అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పలుమార్లు హామీలిచ్చారని వారు గుర్తుచేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వులు (జీవో) జారీ చేసి జేఎన్ జే సొసైటీ సభ్యులకు, అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. సొసైటీ సభ్యులు రమణారావు అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో పాల్గొన్న సభ్యులు తమకు పేట్ బషీరాబాద్, నిజాంపేట స్థలాలనే ఇవ్వాలని కోరుతూ తీర్మానం చేశారు.సీనియర్ పాత్రికేయులు ఎంవీఆర్ శాస్త్రి, జూబ్లీహిల్స్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు గోపరాజు, టీఆర్ ఎస్ మీడియా విభాగం అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, జేఎన్ జే సొసైటీ నాయకులు అశోక్ రెడ్డి, శ్రీనివాసరావు, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ కార్యదర్శి బొల్లం శ్రీనివాస్, టీడబ్ల్యూజేఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు కుంచం శ్రీనివాస్, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవికుమార్, కో-కన్వీనర్లు ఎం. రవికుమార్, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో త్రాగునీటి సరఫరాపై ప్రత్యేక డ్రైవ్

- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య

మంచిర్యాల,నవంబర్ 3, సత్యదీపిక ఉదయం :

వేసవి కాలంలో ప్రజలకు నిరంతరాయంగా సురక్షిత త్రాగునీరు అందించేందుకు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పటిష్ట చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్



(స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో గ్రామీణ నీటి సరఫరా ఈ.ఈ. వెంకటేష్, మిషన్ భగీరథ ఈ.ఈ. మధుసూదన్ లతో కలిసి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, డి.ఈ.లు, ఎ.ఈ.లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎల్‌నినో పరిస్థితులు, రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు నిరంతరాయంగా సురక్షిత త్రాగునీరు అందించేందుకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీ నుండి నుంచి డిసెంబర్ 31వ తేదీ వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా త్రాగునీటి సరఫరా, మౌలిక సదుపాయాల పనితీరును మెరుగుపరచడంతో పాటు, అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రిడ్, బల్క్ వాటర్ సప్లై పథకాల ద్వారా మున్సిపాలిటీలు, పట్టణ స్థానిక సంస్థలకు శుద్ధి చేసిన నీరు సక్రమంగా చేరేలా పర్యవేక్షించాలని, గ్రామీణ ప్రాంతాలలో ప్రతి గ్రామంలోని ప్రతి ఇంటికి సురక్షిత త్రాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా మండల స్థాయి సమావేశాలు నిర్వహించి, క్షేత్రస్థాయి తనిఖీల కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, తనిఖీ కార్యాచరణ ప్రకారం మండల స్థాయి బృందాలు అన్ని ఆవాసాలను సందర్శించి త్రాగునీటి సరఫరా పరిస్థితి, పైప్‌లైన్లలో లీకేజీలు, వాల్వ్‌ల పనితీరు, నీటి సరఫరా వ్యవస్థలోని లోపాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారని తెలిపారు. ఓవర్ హెడ్ సర్వీస్ రిజర్వాయర్లు, గ్రౌండ్ లెవల్ సర్వీస్ రిజర్వాయర్లు, మ్యాన్‌హోల్స్‌ను క్రమం తప్పకుండా శుభ్రపరచడంతో పాటు, నీటి ట్యాంకులకు క్లోరినేషన్ నిర్వహించాలని, అవసరమైన మేరకు బ్లీచింగ్ పౌడర్ వినియోగించి త్రాగునీటి నాణ్యతను నిర్ధారించాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో వేసవిలో నీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి, ఆయా ప్రాంతాలలో ప్రత్యామ్నాయ నీటి వనరులు, సరఫరా మార్గాలను సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. నీటి సరఫరాలో అంతరాయాలు ఏర్పడకుండా ముందస్తు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని తెలిపారు. ప్రజలు తమ ప్రాంతాలలో త్రాగునీటి సమస్యలు ఎదురైతే అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు 1916 టోల్ ఫ్రీ నంబర్ గురించి విస్తృతంగా ప్రచారం కల్పించాలని తెలిపారు. ప్రత్యేక డ్రైవ్‌ను సమర్థవంతంగా అమలు చేసి, రానున్న వేసవి కాలంలో ప్రజలందరికీ సురక్షితమైన, నాణ్యమైన త్రాగునీటిని నిరంతరాయంగా అందించేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

28 ఏళ్ల క్రితం తవ్విన ఒక్క ఇంకుడు గుంత .. నేడు ఒక వాడకు నీటి సిరి గా మారింది

ఖానాపూర్, నవంబర్ 3, సత్య దీపిక ఉదయం

నీటి విలువ తెలిసిన మనిషి ప్రభాకర్. కష్టం అనుభవించిన మనిషి ప్రభాకర్. భవిష్యత్తును 28 ఏళ్ల ముందే చూసిన మనిషి ప్రభాకర్.ఖానాపూర్ పట్టణం విద్యానగర్ కు చెందిన రిటైర్డ్ లైన్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ గారి కథ ఇది.ఒకప్పుడు ఆయన కూడా నీటి కోసం ఎంతో ఇబ్బంది పడ్డారు. వేసవి వస్తే చాలు.. ఇంట్లో



బోరులో నీరు అడుగంటిపోయేది. చుక్క నీటి కోసం పడిగాపులు కాయాల్సి వచ్చేది. ఆ బాధను ఆయన మర్చిపోలేదు.”నాకు వచ్చిన కష్టం నా పిల్లలకు, నా పొరుగు వారికి రాకూడదు” అని ఆయన అప్పుడే నిర్ణయించుకున్నారు.అప్పుడు ఎవరికీ ఇంకుడు గుంత అంటే ఏమిటో తెలియదు. ప్రభుత్వం చెప్పలేదు, అధికారులు చెప్పలేదు. కానీ ప్రభాకర్ మాత్రం తన సొంత ఆలోచనతో, తన సొంత ఖర్చుతో తన ఇంటి ఆవరణలో అతిపెద్ద ఇంకుడు గుంతను తవ్వించారు.ఆ రోజు చాలా మంది ఆయన్ని ఎగతాళి చేశారు. “ఇంట్లో మంచి స్థలం ఉంది, దాన్ని గుంత కోసం వృథా చేస్తున్నాడు” అని అన్నారు. కానీ ప్రభాకర్ గారు ఎవరి మాట వినలేదు. ఆయనకు తెలుసు.. వర్షపు నీటిని భూమిలోకి పంపిస్తేనే రేపు నీరు దొరుకుతుందని.

ఆయన నమ్మకం నిజమైంది.

ఇప్పుడు నిర్మల్ జిల్లా వ్యాప్తంగా భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. ఫిబ్రవరి నెల రాకముందే నీటి కరువు వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. చాలా చోట్ల బోర్లు ఎండిపోతున్నాయి. కానీ ప్రభాకర్ ఇంటి చుట్టుపక్కల మాత్రం పరిస్థితి వేరు. ఆయన ఇంట్లో ఇంకుడు గుంత ఉండడం వల్ల చుట్టుపక్కల ఇళ్లలోని బోర్లలో ఇప్పటికీ నీరు పుష్కలంగా పడుతోంది. ఆ గుంత లేకపోతే ఈపాటికి ఈ ప్రాంతంలోని బోర్లన్నీ ఎండిపోయేవి.28 ఏళ్లుగా ప్రతి వర్షాకాలంలో ఆ గుంతలోకి లక్షల లీటర్ల వర్షపు నీరు చేరి భూమిలోకి ఇంకుతోంది. ఆ నీరే ఇప్పుడు భూగర్భ జలంగా మారి అందరినీ ఆదుకుంటోంది.ప్రభాకర్ కేవలం తన ఇంటి కోసం గుంత తవ్వించుకోలేదు. తెలియకుండానే ఓ వాడకు నీటి భద్రత కల్పించారు. ఆయన ముందుచూపు ఇప్పుడు అందరికీ ఆపన్నహస్తంగా మారింది.ఒక మనిషి.. ఒక ఆలోచన.. ఒక గుంత.. ఇదే ప్రభాకర్ గొప్పతనం.ఆయన లాంటి ముందుచూపు ప్రతి ఒక్కరికీ ఉంటే ఖానాపూర్ లో నీటి కొరత అనే మాటే ఉండదు.



విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన కలెక్టర్ రాజర్షి షా

గుడిహత్నూర్ మోడల్ స్కూల్‌లో ఆకస్మిక తనిఖీ.. విద్యా ప్రమాణాలు, మౌలిక వసతుల పరిశీలన



అదిలాబాదు ప్రతినిధి,సత్యదీపిక ఉదయం

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక వసతులు, పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. మంగళవారం గుడిహత్నూర్ మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు, విద్యార్థుల హాజరు శాతం, మౌలిక వసతులను పరిశీలించారు. ఉపాధ్యాయులతో మాట్లాడి బోధనా ప్రమాణాలు, విద్యార్థుల అభ్యసన సామర్థ్యంపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని సూచించారు.మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించిన కలెక్టర్ విద్యార్థులతో కలిసి నేలపై కూర్చొని భోజనం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా? భోజనం రుచిగా ఉంటుందా? నాణ్యత ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజూ పరిశుభ్రమైన, పోషక విలువలతో కూడిన ఆహారం అందించాలని, భోజన తయారీ, సరఫరాలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని నిర్వాహకులను హెచ్చరించారు.అనంతరం వంటశాల, కిచెన్ గార్డెన్‌ను పరిశీలించారు. పాఠశాల ప్రాంగణంలో సాగు చేస్తున్న వివిధ రకాల కూరగాయల మొక్కలను తిలకించారు. కిచెన్ గార్డెన్‌లో పండించిన తాజా కూరగాయలను విద్యార్థుల భోజనానికి వినియోగించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇటువంటి తోటల ద్వారా విద్యార్థులకు ప్రకృతి, మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెరుగుతుందని తెలిపారు. పాఠశాల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఉపాధ్యాయులు, సిబ్బందికి సూచించారు. అనంతరం పాఠశాలలోని అటల్ టింకరింగ్ ల్యాబ్‌ను సందర్శించిన కలెక్టర్ విద్యార్థులు రూపొందించిన ప్రయోగాలు, ప్రాజెక్టులను పరిశీలించి వారి ప్రతిభను అభినందించారు. అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన యోగా, మ్యూజిక్ రూమ్‌లను ప్రారంభించారు. విద్యార్థులు చదువుతో పాటు సృజనాత్మకత, శారీరక, మానసిక వికాసానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.జిల్లా స్థాయి పీఎం శ్రీ పాఠశాలల మాక్ పార్లమెంట్ పోటీల్లో




గుడిహత్నూర్ తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు విజేతలుగా నిలవడం పట్ల కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు తన చేతుల మీదుగా సర్టిఫికెట్ ఆఫ్ మెరిట్ ప్రశంసాపత్రాన్ని అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, తహసీల్దార్ కవితారెడ్డి, ఏపీఎం సుజాత, సర్పంచ్ ఆడే శీల, ఉపాధ్యాయులు, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల చేతుల్లో స్టీల్ బాటిళ్లు.. పర్యావరణ పరిరక్షణకు చిన్న అడుగు

- చిన్ననాటి నుంచే ప్లాస్టిక్‌కు దూరంగా ఉండాలనే సందేశం
- గోవిందపతి శ్రీవారి సేవ సమితి వినూత్న సేవ

మంచిర్యాల, సత్యదీపిక ఉదయం.

ప్రకృతిని కాపాడటం అంటే భవిష్యత్ తరాల జీవితాలను కాపాడటమేనని



చాటుతూ.. విద్యార్థుల చేతుల్లో స్టీల్ వాటర్ బాటిళ్లు పెట్టి పర్యావరణ పరిరక్షణకు బాటలు వేసింది గోవిందపతి శ్రీవారి సేవ సమితి మంచిర్యాల. మానవసేవే మాధవసేవ అనే నినాదాన్ని ఆచరణలో చూపిస్తూ, సేవా భావానికి సామాజిక బాధ్యతను జోడించి వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. జైపూర్ మండలం మిట్టపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు. ప్లాస్టిక్ వినియోగం నేడు పర్యావరణానికి పెను సవాలుగా మారుతున్న నేపథ్యంలో, దాని ప్రభావాలను తగ్గించేందుకు చిన్నతనం నుంచే పిల్లల్లో అవగాహన కల్పించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్లాస్టిక్ బాటిళ్ల వినియోగాన్ని తగ్గించి, పర్యావరణానికి మేలు చేసే ప్రత్యామ్నాయాలను ఎంచుకోవాలనే సందేశాన్ని విద్యార్థులకు అందించారు. చేతిలో అందించిన స్టీల్ బాటిల్ ఒక సాధారణ వస్తువు మాత్రమే కాదని, ప్రకృతిని పరిరక్షించాలనే బాధ్యతను గుర్తుచేసే మార్గదర్శకమని ఈ కార్యక్రమం చాటిచెప్పింది.

చిన్న అలవాటే.. పెద్ద మార్పుకు పునాది

పర్యావరణ పరిరక్షణ అనేది ఒక్కరోజుతో పూర్తయ్యే కార్యక్రమం కాదని, ప్రతి ఒక్కరూ తమ రోజువారీ జీవితంలో మార్పులు చేసుకున్నప్పుడే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని ఈ సేవా కార్యక్రమం సందేశమిచ్చింది. విద్యార్థుల్లో పర్యావరణ స్పృహ పెంపొందించడంతో పాటు,వారు నేర్చుకున్న మంచి అలవాట్లను కుటుంబ సభ్యులకు,సమాజానికి కూడా విస్తరించేలా ప్రోత్సహించడం అభినందనీయమనే అభిప్రాయం వ్యక్తమైంది. సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలో మంచి మార్పుకు నాంది పలకవచ్చని సమితి సభ్యులు తమ కార్యాచరణతో నిరూపించారు. ఈ కార్యక్రమంలో గోవిందపతి శ్రీవారి సేవ సమితి అధ్యక్షుడు దొమ్మేటి విజయ్ కుమార్, జనరల్ సెక్రటరీ సంపత్, కమిటీ సభ్యులు సత్య ప్రసాద్, బొల్లంపల్లి శ్రీనివాస్, వెల్ది ప్రభాకర్, ఆడిచర్ల ప్రకాష్, ప్రసాద్ కుమార్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ బెల్లంపల్లి కోర్టు కమిటీ ఎన్నిక

- అధ్యక్షులుగా మాసు సుధాకర్ - మహిళా కన్వీనర్ గా సౌమ్య

బెల్లంపల్లి ,నవంబర్ 03, సత్యదీపిక ఉదయం :

ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ బెల్లంపల్లి కోర్టు కమిటీ అధ్యక్షులుగా న్యాయవాది మాసు సుధాకర్, ప్రధాన



కార్యదర్శిగా మురళి శ్రావణ్ ఎన్నికయ్యారు. ఈ రోజు బెల్లంపల్లి బార్ అసోసియేషన్ లో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా జాడి రాజేష్, దేవరాజ్, సహాయ కార్యదర్శులుగా అనిల్ కుమార్, జూబేర్, కోశాధికారిగా కుమార్, కమిటీ సభ్యులు గా గొర్లపల్లి రమేష్, సజ్జనపు సంతోష్, కందుల సందీప్, బుర్సా రమేష్, దాట్ల సతీష్, మద్దిబోయిన శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా సీనియర్ న్యాయవాది, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు కొయ్యల ఏమాజి, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సబ్బాని సాయికుమార్ వ్యవహరించారు.

మహిళా కమిటీ అధ్యక్షురాలిగా సౌమ్య

ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ బెల్లంపల్లి కోర్టు మహిళా కమిటీ కన్వీనర్ గా తౌటం సౌమ్య, కో కన్వీనర్లుగా పీక మమత, అరకొండ లావణ్య, దుర్గం గౌతమి, కమిటీ



సభ్యులు గా ఉమారాణి, స్వర్ణలత ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి కొయ్యల ఏమాజి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన సభ్యులను అభినందించారు. న్యాయవాదుల సమస్యల సాధన కోసం కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎన్నికైన నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

అభివృద్ధి పనులు త్వరగా పూర్తిచేసి, విద్యార్థులకు

సకల సౌకర్యాలు కల్పించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య

మంచిర్యాల,నవంబర్ 3, సత్యదీపిక ఉదయం :

ప్రభుత్వ పాఠశాలలలో అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసి, విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని



నస్పూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, విద్యార్థులకు అందిస్తున్న విద్యా, వసతి సౌకర్యాలు, సివిల్ పనుల పురోగతిని సమీక్షించడంతో పాటు, తరగతి గదులు, వసతి గృహాలు, వంటగది, తాగునీటి సదుపాయాలు, విద్యార్థుల హాజరు, విద్యా ప్రగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్



మాట్లాడుతూ సివిల్ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేందుకు వేగం పెంచాలని, నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పనుల అమలులో ఎలాంటి జాప్యం జరగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యసన స్థాయిని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, ప్రతి విద్యార్థి అభ్యసన సామర్థ్యాన్ని మెరుగుపరిచేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా, వసతి, ఇతర సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని తెలిపారు. విద్యార్థుల వసతి గృహాలు, వంటగదిని పరిశీలించి, విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, పరిశుభ్రత, నిర్వహణ తీరును సమీక్షించారు. నీటిని వృథాను అరికట్టాలని, ప్రతి నీటి బొట్టును బాధ్యతాయుతంగా వినియోగించాలని తెలిపారు. నీటి వృథాకు కారణమవుతున్న లీకేజీలను గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని తెలిపారు. విద్యార్థుల వివరాల నమోదు, రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించరాదని, ఎఫ్ ఆర్ ఎస్ వివరాలను నిర్దేశిత సమయంలోగా పూర్తి చేసి ఎప్పటికప్పుడు నవీకరించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల ప్రధాన భవనం వెలుపల లైటింగ్ సదుపాయం సరిగా లేని విషయాన్ని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఈ డబ్ల్యు ఐ డి సి ఎఈ బషీర్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, గుత్తేదారు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

జిల్లా సైన్స్ కాంగ్రెస్‌లో

కార్మెల్ విద్యార్థినుల సత్తా!

- 87 పాఠశాలల పోటీలో అగ్రస్థానం.. రాష్ట్రస్థాయికి దీక్షిత, సహస్ర ఎంపిక

మంచిర్యాల సెప్టెంబర్ 3,సత్యదీపిక ఉదయం :

జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లా స్థాయి పోటీల్లో మంచిర్యాల కార్మెల్ కాన్వెంట్ హైస్కూల్ (సీబీఎస్ఈ) విద్యార్థినులు టి. దీక్షిత, ఎ. సహస్ర విశేష ప్రతిభ కనబరిచారు. నవంబర్ 2న మంచిర్యాల జిల్లా సైన్స్ కార్యాలయ కేంద్రంలో నిర్వహించిన ఈ పోటీల్లో జిల్లాలోని 87 పాఠశాలలు పాల్గొనగా, కార్మెల్ విద్యార్థినులు తమ ప్రతిభతో ప్రత్యేక గుర్తింపు సాధించారు. 'అవేర్ మైండ్స్' అనే థీమ్‌తో రూపొందించి ప్రదర్శించిన సైన్స్ ప్రాజెక్టు న్యాయనిర్ణేతల ప్రశంసలు అందుకుంది. జిల్లా స్థాయిలో అగ్రస్థానాన్ని కైవసం



చేసుకున్న వీరు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. 87 పాఠశాలల నుంచి వచ్చిన పోటీలో ప్రతిభ చాటి రాష్ట్రస్థాయికి అర్హత సాధించడం పట్ల పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ రినెట్, వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ కృప, కౌన్సిలర్ సిస్టర్ అనుపతో పాటు ఉపాధ్యాయ బృందం విద్యార్థినులను అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ విజయం సాధించి పాఠశాలకు మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ముధోల్ ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక వసతులు కల్పిస్తాం..జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



ముధోల్ , సత్యదీపిక ఉదయం

ముధోల్ ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో (సీహెచ్‌సీ) వైద్య సేవలను మరింత మెరుగుపరిచి, రోగులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. మంగళవారం ఆయన ముధోల్ ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, ఆసుపత్రిలోని వివిధ విభాగాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులు, సిబ్బంది సంఖ్య, ప్రతిరోజూ చికిత్స కోసం వస్తున్న రోగుల వివరాలు, వారికి అందిస్తున్న వైద్య సేవల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రక్త పరీక్షల గది, మందుల పంపిణీ కేంద్రం తదితర విభాగాలను పరిశీలించి, ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన వైద్యం అందించాలని వైద్యులు, సిబ్బందిని ఆదేశించారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన వైద్య సేవలు, మందులు అందుబాటులో ఉంచాలని




సూచించారు. ఆసుపత్రి భవనం పాతదైనందున అవసరమైన మరమ్మతులు, మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఆసుపత్రిలో మార్చురీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని, నూతన ఆసుపత్రి భవన నిర్మాణానికి సంబంధించి ఉన్నతాధికారులతో సంప్రదించి అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. ఈ తనిఖీలో డీసీహెచ్ఎస్ కాశీనాథ్, తహసీల్దార్ శ్రీలత,సర్పంచ్ షబానా బేగం, ఇతర అధికారులు,వైద్యులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భూముల రీ సర్వే ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ ప్రతినిధి , సత్యదీపిక ఉదయం

భూముల రీసర్వే ప్రక్రియను పూర్తి పారదర్శకతతో, పకడ్బందీగా నిర్వహించి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.మంగళవారం ముధోల్ మండలం చందాపూర్ గ్రామంలో కొనసాగుతున్న భూముల రీసర్వే ప్రక్రియను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామంలోని మొత్తం పట్టా భూముల విస్తీర్ణం,సాగునీటి వసతులు ఉన్న భూములు, ఇతర భూముల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.



భూముల సర్వేలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా భూ హద్దులను కచ్చితంగా గుర్తించాలని సూచించారు. భూ యజమానులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ రీ సర్వే చేపట్టాలని తెలిపారు. సర్వే ప్రక్రియను వేగవంతం చేసి, నిర్దేశిత సమయంలోపూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఈ పరిశీలనలో తహసీల్దార్ శ్రీలత,సర్వే అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

యువతలోని ప్రతిభను వెలికితీసేందుకే యువజన ఉత్సవాలు

- అదనపు కలెక్టర్ రాథోడ్ రమేష్

నిర్మల్ ప్రతినిధి,సత్యదీపిక ఉదయం :

యువతలో దాగి ఉన్న సృజనాత్మకత, కళా నైపుణ్యాలను వెలికితీసి వారిని ప్రోత్సహించేందుకే జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు నిర్వహిస్తున్నామని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాథోడ్ రమేష్ అన్నారు.మంగళవారం సోఫీనగర్‌లోని





స్థానిక జె.వి.ఎన్.ఆర్. ఉన్నత పాఠశాలలో జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు--2026లో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక పోటీలను ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత ఇటువంటి పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు. స్వామి వివేకానందుని ఆశయాలు, సందేశాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని, ఆయన బోధనలను భావితరాలకు అందించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జానపద బృంద గానం, జానపద బృంద నృత్యం, నాటిక, చిత్రలేఖనం, కవితా రచన తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించారు. వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు, యువతీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఆయా విభాగాల్లో ప్రథమ




సాధించిన విజేతలు రాష్ట్రస్థాయిలో నిర్వహించే పోటీల్లో నిర్మల్ జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సేవల శాఖ అధికారి బి. శ్రీకాంత్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ వినోద్ కుమార్, పాఠశాల ప్రిన్సిపాల్ పద్మావతి, న్యాయ నిర్ణేతలు జోసఫ్ బాబురావు, ఎట్టెం రజిత, సౌమ్య, మధు, మెట్టు రవి, కొండూరు పోతన్న, విశ్వనాథ్ వర్మ, చెనిగారపు నాగరాజు, వేణుగోపాల్, ఎర్రన్న, రఫిక్, పేట కార్యదర్శి భూమన్న, రవీందర్, భోజన్న తదితరులు పాల్గొన్నారు.

కరువు ప్రభావిత ప్రాంతాల్లో పంట రుణాల రీషెడ్యూలింగ్ వేగవంతం చేయాలి

-తీవ్ర కరువు మండలాల్లో ఐదేళ్లు.. మోస్తరు కరువు మండలాల్లో మూడేళ్ల కాలపరిమితి - రెండు కేటగిరీల్లోనూ ఏడాది పాటు మారటోరియం - బ్యాంకర్లను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

అదిలాబాదు,సత్యదీపిక ఉదయం :

కరువు పరిస్థితులతో పంట నష్టాలు ఎదుర్కొంటున్న రైతులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు పంట రుణాల రీషెడ్యూలింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా బ్యాంకర్లను ఆదేశించారు. అర్హులైన ప్రతి రైతుకు రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్ఎల్‌బీసీ) మార్గదర్శకాల ప్రకారం రుణ పునర్వ్యవస్థీకరణ ప్రయోజనాలు అందించాలని సూచించారు.మంగళవారం సాయంత్రం జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన జిల్లా స్థాయి బ్యాంకర్ల కమిటీ (డీసీసీ) సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని మొత్తం 21 మండలాలను కరువు ప్రభావిత ప్రాంతాలుగా గుర్తించినట్లు తెలిపారు. వీటిలో కరువు తీవ్రత ఆధారంగా నాలుగు మండలాలను తీవ్ర కరువు ప్రభావిత ప్రాంతాలుగా, మిగిలిన 17 మండలాలను మోస్తరు కరువు ప్రభావిత ప్రాంతాలుగా వర్గీకరించినట్లు వివరించారు.ఎస్ఎల్‌బీసీ మార్గదర్శకాల ప్రకారం తీవ్ర కరువు ప్రభావిత మండలాల్లో అర్హులైన రైతుల పంట రుణాలను ఐదేళ్ల కాలపరిమితి కలిగిన టర్మ్ లోన్లుగా మార్చనున్నారు. మోస్తరు కరువు ప్రభావిత మండలాల్లో రుణాలను మూడేళ్ల (36 నెలలు) కాలపరిమితితో రీషెడ్యూల్ చేయనున్నారు. ఈ రెండు కేటగిరీల రైతులకు కూడా రుణ చెల్లింపులపై మొదటి 12 నెలల పాటు మారటోరియం సదుపాయం కల్పించనున్నట్లు



తెలిపారు.ముఖ్యంగా 2026 ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు మంజూరైన కొత్త పంట రుణాలు, రెన్యువల్ చేసిన రుణాలను నిబంధనల ప్రకారం పునర్వ్యవస్థీకరించాలని బ్యాంకు అధికారులకు సూచించారు. అర్హులైన రైతులను గుర్తించి, రుణాల రీషెడ్యూలింగ్ ప్రక్రియలో ఎలాంటి జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కరువు కారణంగా రైతులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను తగ్గించి, వ్యవసాయ కార్యకలాపాలు కొనసాగించేందుకు ఈ రుణ పునర్వ్యవస్థీకరణ దోహదపడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఎల్‌డీఎం ఉత్పల్ కుమార్, వివిధ బ్యాంకుల ప్రతినిధులు, బ్రాంచ్ మేనేజర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల్లో చదివే ప్రతి విద్యార్థి పై

ప్రత్యేక శ్రద్ధ ఉంచాలి

- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.

ముధోల్,నవంబర్ 03,సత్యదీపిక ఉదయం

ప్రభుత్వ బడుల్లో చదివే ప్రతి విద్యార్థిపై ఉపాధ్యాయులు నిరంతరం ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ముధోల్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా



తనిఖీ చేశారు.పాఠశాల ఆవరణను పరిశీలించారు. శిథిలావస్థకు చేరిన భవంతిని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. దాని స్థానంలో నూతన అదనపు తరగతుల నిర్మాణానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. పాఠశాలకు సంబంధించి విద్యార్థులు, ఉపాధ్యాయుల సంఖ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఐదవ తరగతి విద్యార్థులతో కలెక్టర్ నేరుగా మాట్లాడారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలకు రావాలన్నారు. వారి స్నేహితులెవరైనా బడికి రానట్లయితే, వారిని కూడా తీసుకొని రావాలన్నారు. వారితో లెక్కలు సులభంగా అర్థమయ్యేలా మెలకువలను నేర్పి, కొన్ని లెక్కలు చేయించారు. ఇంగ్లీష్ పదాలను వ్యతిరేక క్రమంలో చదివించారు. విద్యార్థుల ప్రతిభను కలెక్టర్ మెచ్చుకున్నారు. పలువురు విద్యార్థులకు పెన్నులను బహుమతులుగా ఇచ్చారు. వారిని అభినందించారు.ఉపాధ్యాయుల బోధన, విద్యార్థుల ప్రతిభపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని పేర్కొన్నారు.ఈ తనిఖీలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, తహసిల్దార్ శ్రీలత, ఎంపిడివో లవకుమార్, డిఎల్పిఓ లక్ష్మణ్, సర్పంచ్ షబానా బేగం, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్‌లో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని

ప్రారంభించిన ఎమ్మెల్యే కోవ లక్ష్మి

ఆసిఫాబాద్ టౌన్, నవంబర్03, సత్యదీపిక ఉదయం :

తెలంగాణ విజన్ సెంటర్ (ఆసిఫాబాద్), డాక్టర్ ప్రభాస్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని తవక్కల్ ఆప్టికల్స్ సెంటర్ వద్ద ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి , మున్సిపల్ చైర్మన్ ఆకాష్ , వైస్ చైర్మన్ ఎండి అహ్మద్ లతో కలిసి రిబ్బన్ కత్తిరించి శిబిరాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ శిబిరంలో పాల్గొనే రోగులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడమే కాకుండా, అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు కూడా చేయనున్నట్లు తెలిపారు. వెనుకబడిన మారుమూల జిల్లా ప్రాంతంలో ఇలాంటి ఉచిత కంటి వైద్య శిబిరాన్ని అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని, ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాగా ప్రతి మంగళవారం జిల్లా కేంద్రంలోని తవక్కల్ ఆప్టికల్స్ సెంటర్ వద్ద ఈ ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడుతుందని నిర్వాహకులు స్పష్టం చేశారు. అంతకముందు నిర్వాహకులు ఎమ్మెల్యే కోవ లక్ష్మి, మున్సిపల్ చైర్మన్ ఆకాష్, వైస్ చైర్మన్ ఎండి అహ్మద్, కౌన్సిలర్ బాలకృష్ణ లకు శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ బాలకృష్ణ, నేత్ర వైద్య సహాయక నిపుణులు వివేకానంద సేవా సమితి డా రఘునందన్, బీ ఆర్ ఎస్ నాయకులు షకీర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

